
షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1st Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers
సంపుటి : 3 సంచిక : 74 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 17 మార్చి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు
VOLUME : 03 ISSUE : 74 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Tuesday 17 March 2026 PAGES : 8 PRICE : 3/-

## ఆంధ్రప్రదేశ్ గౌరవం

# 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'






- త్యాగానికి మానవరూపం పొట్టి శ్రీరాములు గారు
- పొట్టి శ్రీరాములు గారి విగ్రహం తెలుగుజాతి గొప్పతనాన్ని అమరావతి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లింది
- నేను తెలుగువాడినని గర్వంగా చెప్పుకుంటున్నాను
- ఆ గౌరవం మనందరికీ ఇచ్చింది పొట్టి శ్రీరాములు గారు
- అమరావతిలో అమరజీవి విగ్రహం ఏర్పాటు చేస్తాననే యువగళం హామీని నిలబెట్టుకున్నా
- అమరావతిలో 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి లోకేష్







**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 16)**

ఆంధ్రప్రదేశ్ గౌరవం 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'. త్యాగానికి మానవరూపం పొట్టి శ్రీరాములు గారు. వారి విగ్రహం ఏర్పాటు తెలుగుజాతి గొప్పతనాన్ని అమరావతి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిందని విద్య, ఐటీ శాఖల మంత్రి మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆయన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ప్రజారాజధాని అమరావతిలో 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్' పేరుతో నిర్మించిన 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని అమరజీవి త్యాగ శిల్పం వద్ద మంత్రి లోకేష్ నివాళులు అర్పించారు. అమరావతి ప్రాంతంలోని శాఖమూరులో కూటమి ప్రభుత్వం 6.8 ఎకరాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనాన్ని ఏర్పాటుచేస్తోంది. 6 నెలల రికార్డు సమయంలోనే ప్రాజెక్ట్ మొదట దశ పనులు పూర్తిచేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. జై వాసవీ మాత. ఒక మనిషి త్యాగం.. ఒక జాతి గౌరవం. ఒక దీక్ష.. ఒక రాష్ట్రం. అమరజీవి.. చిరంజీవి. మరణంలేని గొప్ప శక్తి. త్యాగానికి మానవరూపం. ఆంధ్రప్రదేశ్ రూపంలో జీవించే ఉన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి రోజు 58 అడుగుల విగ్రహం రూపంలో మనకోసం మళ్లీ జన్మించారు. ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవం ఈ 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'. దూండి రాకేష్ నా దగ్గరకు వచ్చి ఏం పేరు పెట్టాలనేదానిపై సలహా అడిగారు. అప్పుడు నా మనసులో తోచింది ఒక్కటే ఆ విగ్రహం చూస్తే ఆయన త్యాగం గుర్తుకురావాలి. అందుకే 'స్టాచ్యూ ఆప్ శాక్రిఫైస్' అని పెడదాం అని చెప్పాను. అమరజీవి పొట్టి శ్రీరాములు గారి విగ్రహం తెలుగుజాతి గొప్పతనాన్ని అమరావతి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లింది.

**నేను తెలుగువాడినని గర్వంగా చెప్పుకుంటున్నాను**

నేను తెలుగువాడిని, నేను ఆంధ్రప్రదేశ్ పౌరుడినని గర్వంగా చెప్పుకుంటున్నాను. ఆ గర్వం మనందరికీ ఇచ్చింది పొట్టి శ్రీరాములు గారు. ఆయన ఒక వ్యక్తి కాదు తెలుగు గౌరవం. ఆయన ప్రాణత్యాగం.. మన రాష్ట్రం. ఆ మహనీయుడి జయంతి.. మన ఆంధ్రులకు పండుగ. అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను.

**ఈ విగ్రహం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని మనకు నిత్యం గుర్తుచేస్తుంది**

యువగళం పాదయాత్రలో నేను ఆర్యవైశ్య సోదరులను అనేకసార్లు కలిశాను. వాళ్లకి ఉన్న సమస్యల గురించి చర్చించాం. అధికారంలోకి వచ్చిన వెంటనే కొన్ని పరిష్కరించాం, ఇంకొన్ని సమస్యలు ఉన్నాయి. అవి కూడా పరిష్కరిస్తాం. అమరావతిలో అమరజీవి విగ్రహం ఏర్పాటు చేస్తామని యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చాను. ఇచ్చిన హామీని తక్కువ సమయంలోనే నిలబెట్టుకోవడం ఆనందంగా ఉంది. 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్' 58 అడుగులు అమరజీవి ఆమరణ దీక్షచేసిన 58 రోజులకు సంకేతం. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకోసం ఆయన చేసిన త్యాగాన్ని మనకు ప్రతిరోజు గుర్తుచేస్తుంది. మనం ఒకరోజు ఉపవాసం ఉండాలి అంటే ఇబ్బంది పడతాం. అలాంటిది ▶ మిగతా 2లో

## పశ్చిమాసియా గగనతలంలో ప్రళయకాల విమానం.. దీని తోక పొడవు 5 మైళ్లు..



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 16)**

అమెరికా అమ్ములపొదిలోని ఆ విమానం గాల్లోకి లేస్తే.. శత్రువుకు కంటిమీద కునుకు ఉండదు. అమెరికా ఎంత దెబ్బతిన్నా.. శత్రువుపై ప్రతిదాడి చేసేందుకు అవసరమైన న్యూక్లియర్ కోడ్స్‌ను జాగ్రత్తగా సముద్రగర్భంలోని అణు జలాంతర్గాములు.. ఖండాంతర క్షిపణులు.. బాంబర్ విమానాలకు ఇది చేరుస్తుంది. గాల్లో ఓ న్యూక్లియర్ కమాండ్ పోస్టులా పనిచేస్తుంది. సాధారణంగా ఈ విమానాలు అమెరికా దాటి బయటకు వెళ్లిన సందర్భాలు అరుదు. కానీ.. ఈసారి ఇరాన్ యుద్ధం వేళ పశ్చిమాసియా గగనతలంలో దీని కదలికలు కనిపిస్తున్నాయి. ఈ విమానమే నేవీ బోయింగ్ 'ఇ-6బి మెర్క్యూరి'..!

**గాల్లో అణు కమాండ్ సెంటర్..!**

తీవ్ర సంక్షోభ సమయంలో దళాలకు అత్యవసర సమాచారం పంపించడానికి ఈ విమానాలు స్ట్రాటజిక్ కమాండ్ పోస్టుల పాత్రను పోషిస్తాయి. ఇవి నేషనల్ కమాండ్ అథారిటీ (అమెరికా అధ్యక్షుడు, రక్షణ మంత్రి దీనిలో సభ్యులు)కి అమెరికా స్ట్రాటజిక్ (అణ్వాయుధ), నాన్ స్ట్రాటజిక్ దళాలకు మధ్య అనుసంధానంగా వ్యవహరిస్తాయి. అమెరికా నౌకాదళానికి సంక్షోభ సమయంలో టేక్ ఛార్జ్ అండ్ మూవ్ ఔట్ విధులను ఇవే నిర్వహిస్తాయి. ఇలాంటి విమానాలు అమెరికా వద్ద 16 ఉన్నాయి. ప్రస్తుతం అమెరికాలోని ఓక్లహోమాలోని టింకర్ ఎయిర్‌ఫోర్స్ బేస్‌లో ఐరన్‌మెన్, షాడోస్ స్క్వాడ్రన్లు వీటిని నిర్వహిస్తున్నాయి. ▶ మిగతా 2లో

## జగన్ ప్రభుత్వం సీమ ప్రజలకు తీరని ద్రోహం చేసింది: కాల్వ శ్రీనివాసులు




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 16)**

షార్ట్స్‌లో చూడండిరాయదుర్గం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన తాగునీటి కష్టాలకు చెక్ పెట్టేలా, 'జల్ జీవన్ మిషన్' కింద భారీ తాగునీటి పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. డి.హీరేహాళ్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. 2019లోనే తాము ఈ ప్రాజెక్టుకు అంకురార్పణ చేశామని, కానీ ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం రాజకీయ కక్షతో దీనిని పక్కన పెట్టి సీమ ప్రజలకు తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. వెనకబడిన రాయలసీమకు దక్కాల్సిన అభివృద్ధిని అడ్డుకున్న జగన్‌రెడ్డిని ఈ ప్రాంతం నుంచి వెలివేయాలని, ఆయన మళ్ళీ అధికారం దరిదాపుల్లోకి రాకుండా చూడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్టు మంజూరైనందుకు కృతజ్ఞతగా మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ చిత్రపటాలకు పాలతో అభిషేకం నిర్వహించి తన అభిమానాన్ని చాటుకున్నారు.

## దేశంలో వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత లేదు: కేంద్ర ప్రభుత్వం ప్రకటన

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 16)**

వంటగ్యాస్ కొరత ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. గృహ వినియోగదారులకు 100 శాతం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఎల్పీజీ స్టాక్ గృహావసరాలకు సరిపోయేంత ఉందని తెలిపింది. పెట్రోల్, డీజిల్ కూడా తగినంత అందుబాటులో ఉందని కేంద్రం తెలిపింది. అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్ కొరత లేదని స్పష్టం చేసింది. పర్షియన్ గల్ఫ్ నుంచి బయలుదేరిన శివాలిక్ ఎల్పీజీ క్యారియర్ హర్మ్యూజ్ జలసంధిని దాటి భారతదేశం సమీపానికి



చేరుకుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. నేడు సాయంత్రం 5 గంటలకు ఈ క్యారియర్ భారత్ చేరుకునే అవకాశం ఉందని తెలిపింది. పశ్చిమాసియా ప్రాంతంలోని అన్ని భారత నౌకలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. ప్రతి నౌకలోని సిబ్బందితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 611 మందితో కూడిన 22 భారతీయ జెండా కలిగిన నౌకలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

## హర్మ్యూజ్ రక్షణకు ట్రంప్ పిలుపు.. వస్తామంటూ చైనా షరతు



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 16)**

ఇరాన్ యుద్ధం కారణంగా దెబ్బతిన్న హర్మ్యూజ్‌ను సురక్షితంగా ఉంచేందుకు, ఇంధన రవాణాను క్రమబద్ధీకరించేందుకు ముందుకురావాలని ట్రంప్ పలు దేశాలను కోరారు. ఈ విషయంపై చైనా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. హర్మ్యూజ్ రక్షణకు తాము ముందుకురావాలంటే.. పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ ఇరువర్గాలకు సూచించారు. ఈ ఘర్షణల వల్ల అంతర్జాతీయ ఇంధన ప్రవాహం, ప్రాంతీయ శాంతి, ప్రపంచ స్థిరత్వం దెబ్బతిన్నాయన్నారు. ఉద్రిక్తతలు మరింత పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని లిన్ జియాన్ అమెరికాకు సూచించారు. ప్రస్తుత ఘర్షణలు ఆగితేనే ప్రాంతీయ స్థిరత్వం సాధించగలమని పేర్కొన్నారు. ఈనెల చివర్లో ట్రంప్ బీజింగ్ పర్యటన గురించి అమెరికాతో చర్చలు జరుగుతున్నాయన్నారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు మెరుగుపరుచుకోవడంలో ఈ పర్యటన కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆదివారం ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో మీడియాతో ట్రంప్ ▶ మిగతా 2లో

## యుద్ధరంగంలోకి తొలిసారి ఇరాన్ 'డ్యాన్సింగ్ మిసైల్'..



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 16)**

గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలు, ఆస్తులే లక్ష్యంగా ఇరాన్ దాడులు కొనసాగిస్తోంది. బహ్రెయిన్, ▶ మిగతా 2లో

## మొదటి పేజీ తరువాయి

# పశ్చిమాసియా గగనతలంలో ప్రళయకాల విమానం.. దీని తోక పొడవు 5 మైళ్లు..

సాధారణ బోయింగ్ 707 మోడల్ విమానాల్లో మార్పులు చేసి వీటిని సిద్ధం చేశారు. సాధారణంగా అత్యంత కీలకమైన వీఎల్ఎఫ్ సందేశాలను ప్రసారం చేసే గ్రౌండ్ స్టేషన్లు కూడా ఇందులో ఉన్నాయి. సాధారణంగా యుద్ధాలు మొదలైతే శత్రువుల తొలి లక్ష్యాల్లో గ్రౌండ్ స్టేషన్లు ఉంటాయి. ఈ నేపథ్యంలో ఇ-6బి మెర్క్యూరి విమానాలను వీఎల్ఎఫ్ సందేశాలు పంపే సేవల కోసం అమెరికా ఉపయోగించనుంది.

**అణు జలాంతర్గాములకు ఆదేశాలు..**

టేక్ ఛార్జ్ అండ్ మూవ్ ఔట్ ఆపరేషన్ల వేళ ఇవి నేవల్ బాలిస్టిక్ మిసైల్ ఫోర్స్‌కు నేషనల్ కమాండ్ సెంటర్ ఆదేశాలను చేరవేయగలవు. సాధారణంగా న్యూక్లియర్ సబ్‌మెరైన్లు సముద్ర జలాల్లో అత్యంత రహస్యంగా సంచరిస్తాయి. వీటికి సందేశాలను పంపేందుకు ఈ డూమ్స్‌డే విమానానికి ప్రత్యేకంగా 'వెరీ లో ఫ్రీక్వెన్సీ' (ఖూఖీ) కమ్యూనికేషన్ యాంటెనా ఉంటుంది. దీని పొడవు సుమారు 5 మైళ్లు ఉండటం విశేషం. దీని ట్రాప్‌డోర్‌లో మరో చిన్న యాంటెనా కూడా ఉంటుంది. వీటినుంచి వెలువడే వీఎల్ఎఫ్ సంకేతాలు చాలా శక్తిమంతమైనవి. ఇవి సముద్రజలాల్లో 60 అడుగుల కింద వరకు చొచ్చుకెళ్లి జలాంతర్గాములతో సంభాషిస్తాయి.

**పొడవైన తోకతో.. ప్రత్యేక పద్ధతిలో..**

ఇ-6బి మెర్క్యూరికి ఉన్న 5 మైళ్ల పొడవైన యాంటెనా గాల్లో ఉన్న సమయంలో విమానానికి సమాంతరంగా వస్తుంది. దీనిని సముద్రం వైపు నిలువుగా తీసుకురావడానికి ఈ విమానం 20,000 అడుగుల ఎత్తుకు చేరుకొని చాలా నెమ్మదిగా ఒక వైపునకు ఒరిగి ప్రత్యేక విధానంలో ప్రయాణిస్తుంది. ఆ సమయంలో దాని 5 మైళ్ల యాంటెనా నిలువుగా సముద్రం పైకి వస్తుంది. అలా నీటి అడుగులో ఉన్న అణు జలాంతర్గాములకు సందేశాలను పంపిస్తుంది. ఈ ప్రక్రియ చాలా నిదానంగా జరుగుతుంది. ఒక్కోసారి దీనికి కొన్ని గంటల సమయం పట్టొచ్చు.ఇక అమెరికాలోని వివిధ ప్రదేశాల్లో మోహరించిన ఖండాంతర క్షిపణులను ఈ విమానాలు గాల్లో నుంచే రిమోట్ విధానంలో ప్రయోగించగలవు. దీంతోపాటు అణ్వస్త్రాలను మోసుకెళ్లే బాంబర్లతో సమన్వయం చేసుకొంటూ దాడులు చేయించగలవు. ఇరాన్ అణు కార్యక్రమమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ వేళ ఈ ఎగిరే అణు కమాండ్ సెంటర్ పశ్చిమాసియాలో కనిపించడం ఆందోళనకరంగా మారింది. అమెరికా నౌకాదళంలో అత్యంత శక్తిమంతమైన ఆయుధాలు మొత్తం ఇప్పుడు పశ్చిమాసియా పైనే గురిపెట్టి ఉన్నాయి. ఇరాన్ తన వద్దనున్న యురేనియంతో డర్టీబాంబ్ ప్రయోగం వంటి చర్యలకు పాల్పడితే యుద్ధం మరింత ముదరనుంది.

# హర్మూజ్ రక్షణకు ట్రంప్ పిలుపు.. వస్తామంటూ చైనా షరతు

మాట్లాడుతూ.. హర్మూజ్ ప్రాంతంలో చైనా ప్రయోజనాలే ఎక్కువని వ్యాఖ్యానించారు. ఆ జలసంధిని రక్షించేందుకు ముందుకురావాలని బీజింగ్‌కు పిలుపునిచ్చారు. ఆ దేశం ఇచ్చే సమాధానాన్ని బట్టి బీజింగ్ పర్యటనకు వెళ్లాలా, వాయిదా వేయాలా అనే విషయంపై నిర్ణయం తీసుకుంటానన్నారు.

# యుద్ధరంగంలోకి తొలిసారి ఇరాన్ 'డ్యాన్సింగ్ మిసైల్'..

సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) వంటి దేశాల పైకి భారీగా క్షిపణులు, డ్రోన్లను ప్రయోగిస్తోంది. తాజాగా ఇజ్రాయెల్, యూఎస్ స్థావరాలే లక్ష్యంగా చేసిన దాడుల్లో టెహ్రాన్ అధునాతన క్షిపణులను ప్రయోగించింది. యుద్ధంలో మొదటిసారిగా ఇరాన్ 'సెజ్జిల్ క్షిపణి'ని వినియోగించినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ క్షిపణిని డ్యాన్సింగ్ మిసైల్, అషౌరా వంటి పేర్లతో పిలుస్తారు. సుదూరప్రాంతాల్లోని శత్రు లక్ష్యాలను ఇది సమర్థవంతంగా ధ్వంసం చేయగలదు.

**ఏమిటీ డ్యాన్సింగ్ మిసైల్ ?**

ఇరాన్ స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన డ్యాన్సింగ్ మిసైల్ (ఖుఅఎఆఅస్త్ర వీఆంంఆశ్రీవ) రేంజి 2,000 కిలోమీటర్ల పైమాటే. ఇది 700 కిలోల వార్ హెడ్‌లను మోసుకెళ్లగలదు. అత్యధిక ఎత్తులో కూడా సమర్థవంతంగా తిరుగుతూ లక్ష్యాన్ని ఢీకొట్టే సామర్థ్యం ఉండడంతో దీనిని డ్యాన్సింగ్ మిసైల్ అని పిలుస్తారు. ఐరన్ డోమ్ వంటి క్షిపణి రక్షణ వ్యవస్థలను తప్పించుకునేలా దీనిని రూపొందించారు. సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ (జూ×ూ) ప్రకారం.. ఈ క్షిపణి దాదాపు 18 మీటర్ల పొడవు, 1.25 మీటర్ల వ్యాసం ఉంటుంది. దీని బరువు 23,600 కిలోగ్రాములు. ఈ క్షిపణుల రూపకల్పనను ఇరాన్ (×తీఖుఅ) 1990లో ప్రారంభించింది. మొదటిసారిగా దీనిని 2008లో పరీక్షించారు. ఆ సమయంలో ఈ క్షిపణి దాదాపు 800 కిలోమీటర్లు ప్రయాణించినట్లు తెలుస్తోంది. మెరుగైన నావిగేషన్ వ్యవస్థలను రూపొందించి 2009లో రెండోసారి పరీక్షించారు. అనంతరం పలుమార్లు పరీక్షించారు. ఆరోసారి ప్రయోగం చేసే సమయంలో ఈ క్షిపణి హిందూ మహాసముద్రంలోకి దాదాపు 1,900 కిలోమీటర్లు ప్రయాణించినట్లు తెలుస్తోంది.


# మండలంలో రైతన్న మీకోసం




(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 16)

రైతన్న మీకోసం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ విస్తరణ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మల్లవరం, కుంచేపల్లి, పాములపాడు, రైతు సేవ కేంద్రాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాలలో రైతు ను రాజుగా చేసేందుకు ఈ ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలియజేశారు. దీనిలో భాగంగా నీటి భద్రతను పాటించాలని, ఆహారపు అలవాట్లు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలి.పంటలు మార్పిడి పాటించాలని చిరు దాన్యాలు అయిన రాగులు జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి వాడికి మళ్ళీ డిమాండ్ వచ్చిందని చిరుధాన్యాలు సాగు మరింత పెంచాలని తెలియజేశారు. ప్రకృతిలో వచ్చే వాతావరణ మార్పులకు తట్టుకునే పరిష్కారం మార్గంగా ప్రకృతి వ్యవసాయం పెద్ద ఎత్తున అవలంబించాలి అగ్రిటెక్ సాగుకు టెక్నాలజీ తోడైతే ఇక మన రైతులకు తిరిగి ఉండదు. రాష్ట్రంలో ప్రతి రైతు ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ 11 నెంబర్ల యూనిక్ ఐడి నమోదు తో ప్రభుత్వం పథకాలను వర్తింప చేస్తున్నాం డ్రిప్ స్ప్రింకర్లు సేద్యాన్ని విస్తరించి నీటి వినియోగ సామర్థ్యం 40 నుంచి 50% వరకు పెంచి రైతు ఉత్పాద గతను పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎస్సీ, ఎస్టీ రైతులకు బిందు సేద్యం పై గతంలో రద్దు చేసిన 100% సబ్సిడీని ఈ ప్రభుత్వం పునరుద్దించిందన్నారు. అలాగే ప్రకాశం రాయలసీమ జిల్లాలలో మధ్యతరగతి 10 ఎకరాల లోపు రైతులకు గత ప్రభుత్వం సబ్సిడీ తగ్గించగా దాన్ని ఈ ప్రభుత్వం 90 శాతానికి పెంచింది యంత్రాలు టెక్నాలజీ వాడుకతో వ్యవసాయంలో పెట్టుబడి తగ్గుతుందని అందుకే వ్యక్తిగతంగా రైతులకు యంత్రాల సరఫరా చేస్తుందన్నారు. కిసాన్ డ్రోన్ అందిస్తుంది పంటలు విస్తీర్ణం తెలుసుకోవటానికి పంటల ఆరోగ్య స్థితి అంచనా వేయటానికి సాటిలైట్ టెక్నాలజీ వాడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని రైతు సేవ కేంద్రాల వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ గౌరవం 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'









ఒక రాష్ట్ర ఏర్పాటుకోసం ఆయన 58 రోజులు దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారు. ఈ చరిత్ర భావితరాలకు అందించడం మన బాధ్యత. 2025 సెప్టెంబర్ 3న విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశాం. 194 రోజుల్లోనే విగ్రహ ఏర్పాటు పూర్తిచేసిన కూటమి ప్రభుత్వం, ట్రస్ట్, అధికారులు, సిబ్బంది, భవన నిర్మాణ కార్మికులు అందరినీ అభినందిస్తున్నాను. మా రౌడీ దూండీని ఎప్పుడూ స్పీడ్ పెంచాలి అంటూ ఉంటాను. విగ్రహ ఏర్పాటుమాత్రం జెట్ స్పీడ్ లో చేశారు. ఇంత స్పీడ్ గా చేస్తారు అని నేను ఊహించలేదు.

**అమరజీవి పొట్టి శ్రీరాములు నిత్యపోరాటయోధుడు**

పొట్టి శ్రీరాములు గారు స్వార్థంలేని ఉద్యమం చేశారు. సమాజాభివృద్ధి కోసం ఒక కార్యకర్తలా పనిచేశారు. రాజకీయాలు చేయలేదు. పదవులు ఆశించలేదు. గాంధీ సబర్మతి ఆశ్రమంలో చేరారు. స్వాతంత్ర్యం కోసం పోరాడారు. సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలుకి వెళ్లారు. నెల్లూరులో దళితులకు ఆలయప్రవేశం కోసం ఉద్యమించారు. అంటరానితనంపై పోరాడారు. ఐదుసార్లు నిరాహార దీక్షలు చేశారు. నాడు ఆంధ్రుల ఇబ్బందులు ప్రత్యక్షంగా చూశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేయకపోవడం మహాపాపం అని ప్రకటించారు. కొందరి స్వార్థం కోసం ఆంధ్రుల ఆత్మగౌరవం బలికాకూడదన్నారు. వస్తే ప్రత్యేక రాష్ట్రం..పోతే తన ప్రాణం అనుకున్నారు. దీక్షకు ఎవరూ స్థలం ఇవ్వకపోతే రోడ్డు మీదే ఆమరణదీక్ష చేస్తానన్నారు. ఆయన నిత్యపోరాటయోధుడు. ఆయన నా యువగళం పాదయాత్రకు స్ఫూర్తి. అప్పటి ప్రభుత్వం నా నైట్ బస్ పెట్టుకోవడానికి ఎవరైనా భూమి ఇస్తే 22-ఏలో పెడతామని బెదిరించారు. అప్పుడు నేను ఒకటే చెప్పేవాడిని. ఎవరూ స్థలం ఇవ్వకపోతే నేను రోడ్డు మీద పడుకుంటా అని.

**58 రోజులపాటు దీక్ష చేసి ప్రాణత్యాగంతో ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారు**

మద్రాసులో బులుసు సాంబమూర్తి ఇంట్లో 1952 అక్టోబర్ 19వ తేదీన ఆమరణ దీక్ష ప్రారంభించారు. దీక్ష మొదటి రోజు 53.9 కేజీల బరువు ఉన్న పొట్టి శ్రీరాములు 58వ రోజు 38.1 కేజీలకు తగ్గారు. పొట్టి శ్రీరాములు గారి స్థానంలో ఏ ఒక్కరున్నా దీక్ష విరమించేవారు. అమరజీవి తాను అనుకున్నట్టే వస్తే రాష్ట్రం..పోతే ప్రాణం అనుకుని దీక్ష విరమించలేదు. 58 రోజులపాటు దీక్ష చేసి తన ప్రాణాలను త్యాగం చేశారు. ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారు. ఒక్క ప్రాణత్యాగం కోట్ల మందిని కదిలించింది. ఢిల్లీ దిగివచ్చింది. కర్నూలు రాజధానిగా 1953 అక్టోబర్ 1వ తేదీన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది.

**భారతదేశ చరిత్ర, భౌగోళిక స్వరూపంపై అమరజీవి తీవ్ర ప్రభావం చూపారు**

ప్రముఖ చరిత్రకారుడు రామచంద్ర గుహ.. అమరజీవి పొట్టి శ్రీరాములు గురించి ఒక వ్యాసం రాశారు. దురదృష్టం ఏంటంటే ఆంధ్రప్రదేశ్ బయట పొట్టి శ్రీరాములు గారిని మర్చిపోయారు అని రాస్తూ.. ఆయన ఏం చెప్పారో తెలుసా? భారతదేశ చరిత్ర, భౌగోళిక స్వరూపంపై అమరజీవి తీవ్ర ప్రభావం చూపారు.

ఆయన దీక్ష తరువాత.. భారతదేశ చిత్రపటంపై భాషాప్రయుక్త రాష్ట్రాల రేఖలు ఏర్పడ్డాయని అన్నారు. పొట్టి శ్రీరాములు గారిని భారతదేశ మెర్కాటర్ గా రామచంద్ర గుహ అభివర్ణించారు. 1569లో ప్రపంచ పటాన్ని తయారు చేసిన జర్మన్-ఫ్లెమిష్ భౌగోళిక శాస్త్రవేత్త ఈ మెర్కాటర్. అంతటి గొప్ప వ్యక్తి మన పొట్టి శ్రీరాములు గారి చరిత్ర దేశం మొత్తం గుర్తుపెట్టుకునేలా ఈ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం మన అదృష్టం.

**రాజకీయాలకు అతీతంగా పనిచేసిన గొప్ప వ్యక్తి రోశయ్య గారు**

మీతో ఎప్పుడు సమావేశం అయినా మొదట గుర్తొచ్చేది రోశయ్య తాత. ఆయన రాజకీయాల్లో స్టేట్స్ మ్యాన్. ఆయన అసెంబ్లీలో మాట్లాడితే అంతా నిశ్శబ్దం. అంత శ్రద్ధగా వినేవారు. ఆయన లేని లోటు కనిపిస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత ప్రతి పుట్టిన రోజుకి నేను ఫోన్ చేసి మాట్లాడేవాడిని. రాజకీయాలకు అతీతంగా పనిచేసిన గొప్ప వ్యక్తి మాజీ సీఎం రోశయ్య గారు.

**అమరావతిలో అమరజీవి విగ్రహం ఏర్పాటుచేస్తాననే యువగళం హామీని నిలబెట్టుకున్నా**

ఎన్ని కోరికలు తీర్చినా మన దూండి రాకేష్ కు ఇంకో చివరి కోరిక ఉంటుంది. ఇప్పుడు పొట్టి శ్రీరాములు గారి పేరు మీద స్మారక నాణెం విడుదల చేయాలని అడిగారు. కేంద్ర ప్రభుత్వంలో మాట్లాడి స్మారక నాణెం విడుదల కోసం ప్రయత్నం చేస్తున్నాం. ఆయన జయంతి రోజున నేను ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడం నా అదృష్టం. భారతదేశమే ఆశ్చర్యపోయేలా విగ్రహావిష్కరణ జరిగింది. యువగళం హామీ నెరవేర్చిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత గారికి, ట్రస్ట్ వారికి, 10 రూపాయల దగ్గర నుంచి కోటి రూపాయలు విరాళం ఇచ్చిన వారు ఉన్నారు. విరాళం ఎంత అనేది కాదు.. మంచిపనిలో భాగస్వామ్యం అవ్వాలనే ఆలోచన గొప్పది. సీఆర్డీయే, అధికారులు, ఆర్యవైశ్య పెద్దలకు అందరికీ అభినందనలు. 12 నెలల్లోనే స్మృతి వనం, ఫోటో గ్యాలరీ, మ్యూజియం, మినీ థియేటర్, ఆడిటోరియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ల నిర్మాణం పూర్తిచేయాలని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు ఎస్. సవిత, టీజీ భరత్, పి.నారాయణ, కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, ఎమ్మెల్యేలు శ్రీరామ్ రాజగోపాల్(తాతయ్య), ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా, పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులు, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు, ఆర్యవైశ్య సామాజిక వర్గ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలు వడగాల్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

ఈ ఏడాది వేసవి కాలంలో వడగాల్పులు అధికంగా నమోదైయ్యే అవకాశం ఉండడంతో, ప్రజలు వడగాల్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది వేసవి కాలంలో వడగాల్పులు అధికంగా నమోదైయ్యే అవకాశం ఉండడంతో, ప్రజలు వడగాల్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవిలో మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు బయట తిరగరాదని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు. జిల్లా యంత్రాంగం తరపున సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను కూడా రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల కోసం తాగునీటి సదుపాయం కల్పించేందుకు ప్రతి మండల కార్యాలయాల్లో, సచివాలయాల్లో, ముఖ్య కూడళ్ళలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని ముఖ్య కూడళ్ళలో షెల్టర్స్, చలివేంద్రాల ఏర్పాటు పట్ల దృష్టి సారించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వడగాల్పులు వలన వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైన మందులు అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, సిద్ధంగా ఉంచినట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, ఎస్డిసి శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, స్టెప్ సిఈఓ శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.










షణ్ముఖ

వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

17.03.26 మంగళవారం


# మీలాగా తప్పులు చేసిన వారిని పక్కన పెట్టుకోం



### తల్లి, చెల్లిని రోడ్డు పాలు చేసిన చరిత్ర మీది
### వైసీపీ పై మంత్రి స్వామి ఫైర్
### ఎంపీ పుట్టా మహేష్ పై వస్తున్న వార్తల పై స్పందన

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 16)**

మీలాగా తప్పులు చేసే వారిని పక్కన పెట్టుకొని తిరిగే పార్టీ టిడిపి కాదని వైసీపీ పై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఫైర్ అయ్యారు. సోమవారం ఒంగోలులో మీడియాతో మంత్రి మాట్లాడుతూ ఎంపీ పుట్టా మహేష్ పై మీడియాలో వస్తున్న కథనాల పై పార్టీ నాయకత్వం స్పందించిందన్నారు. ▶మిగతా 4లో

# వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించండి



### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 16)**

వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని కంభం బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఆయన సోమవారం సాయంత్రం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల మార్కాపురం జిల్లా కేంద్రంగా మార్కాపురం పట్టణం ఏర్పాటు ▶మిగతా 4లో

# వంటగ్యాస్ సరఫరాకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు

### కలెక్టర్ పి రాజాబాబు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)**

మధ్యప్రాచ్య దేశాలలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల నేపద్యంలో జిల్లాలో వినియోగదారుకు వంటగ్యాస్ సరఫరా పరంగా ఎటువంటి ఇబ్బందులు కలుకుండా అన్ని చర్యలు పటిష్టంగా చేపట్టామని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని విసి హాల్లో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలసి మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వంటగ్యాస్ నిల్వల పరిస్థితి, సరఫరా, వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ పరిస్థితుల మూలంగా గ్యాస్ నిల్వలు తగ్గి, ధరలు పెరగుతాయని సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మి వినియోగదారులు ఎవరూ ఆందోళన చెందవద్దని కోరారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో గృహ వినియోగదారుల అవసరాలకు సరిపడా పూర్తి స్థాయిలో ఎల్పీజీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లు నమ్మి అపోహలు, ఆందోళనలకు గురికావద్దని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లాలో 5,51,759 డొమెస్టిక్ ఎల్పీజీ కనెక్షన్స్ ఉండగా, మార్కాపురం జిల్లాలో 3,22,279 డొమెస్టిక్ ఎల్పీజీ కనెక్షన్స్ ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. అలాగే ప్రకాశం జిల్లాలో 39 గ్యాస్ ఏజెన్సీలు ఉండగా, మార్కాపురం జిల్లాలో 25 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. డొమెస్టిక్ ఎల్పీజీ వినియోగదారులకు పంపిణీ చేసేందుకు రోజుకు సగటున 9,875 సిలిండర్లు అవసరమై ఉండగా, డీలర్ల వద్ద 11,542 సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని, వినియోగదారులకు ఫస్ట్ ఇన్-ఫస్ట్ అవుట్ విధానంలో వాటిని పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో స్టాక్ కొరత అనేది ఎక్కడా లేదని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు జాయింట్ కలెక్టర్, సంబంధిత డీలర్లతో సమావేశమవుతూ రోజు వారీ నిల్వలు, బుకింగ్, పంపిణీ విధానాన్ని పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. గృహ వినియోగదారులతో పాటు సంక్షేమ హాస్టళ్లు, ఆసుపత్రులకు కూడా ప్రాధాన్యతగా గ్యాస్ సరఫరా చేస్తున్నామన్నారు. జిల్లాలో వంటగ్యాస్ సరఫరా సజావుగా జరుగుతోందన్నారు. ఎల్పీజీ నిల్వలు, పంపిణీ గురించి ప్రభుత్వ అధికారిక మార్గాల ద్వారా విడుదల చేస్తున్న సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, పుకార్లను నమ్మి అనవసరమైన అపోహలు, ఆందోళనలతో అవసరానికి మించి అదనంగా సిలిండర్లు బుక్ చేసుకోవడం జరుగుతుందన్నారు. అవసరం ఉన్నపుడే సిలిండర్లు బుక్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను ఆసరాగా తీసుకొని, రూమర్స్‌ను క్రియేట్ చేయడం, సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం గాని లేదా ఏజెన్సీస్ వారు ఎల్పీజీ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం లేదా అధిక ధరలకు విక్రయించడం వంటి బ్లాక్ మార్కెటింగ్ చర్యలు ఎవరైనా చేపట్టినట్లయితే వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. గ్యాస్ సరఫరాలో ఎటువంటి అక్రమ కార్యకలాపాలు జరగకుండా అధికారులు కఠినంగా పర్యవేక్షిస్తున్నారని, ప్రతి వినియోగదారునికి అవసరమైన గ్యాస్ సిలిండర్ అందేలా జిల్లా యంత్రాంగం, ఆయిల్ కంపెనీలు సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి మాట్లాడుతూ ఎల్పీజీ నిల్వలు, పంపిణీ, పర్యవేక్షణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి ఎల్పీజీ గృహ వినియోగదారులకు ▶మిగతా 4లో

# చరిత్ర మరువలేని మహా మనిషి

### అమరజీవి పొట్టి శ్రీరాములు
### ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి







**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 16)**

చరిత్ర మరువలేని మహా మనిషి అమరజీవి పొట్టి శ్రీరాములు అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలు జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. మొదటిగా తెలుగు రాష్ట్రం కోసం అమరుడైన అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని అమరావతి పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుదు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు సంయుక్తంగా అమరావతిలో ఆవిష్కరించిన కార్యక్రమాన్ని వర్చువల్‌గా ఇక్కడ కలెక్టరేట్లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, అధికారులు వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మన జాతిపిత మహాత్మా గాంధీ సైతం పొట్టి శ్రీరాములు లాంటి వ్యక్తులు ఇంకో పది మంది ఉంటే ఎప్పుడో స్వాతంత్ర్యం సిద్ధించేదని అన్నారని గుర్తు చేశారు. అంతటి పోరాటపటిమగల పొట్టి శ్రీరాములు అప్పటి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో కలిసి ఉన్న తెలుగు ప్రజల కష్టనష్టాలను చూసి బాధపడి, తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని మద్రాస్‌లో ఆమరణ నిరాహార దీక్ష 58 రోజులు పాటు చేపట్టి అమరుడయ్యాడన్నారు. అది చూసిన తెలుగు ప్రజలు రాష్ట్రమంతటా ఉద్యమం వ్యాపించి అప్పటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తెలుగు ప్రజలకు ఆంధ్రప్రదేశ్ నామకరణంతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేశారన్నారు. వారి త్యాగానికి

# అమరజీవి పొట్టి శ్రీరాములుకి ఘన నివాళులు

### నగరంలోని ప్రకాశం భవన్ నందు 125వ జయంతి వేడుకలు
### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దామచర్ల

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)**



ఒంగోలు నగరంలోని సివిఎన్ రీడింగ్ రూమ్ నందు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి కూటమి ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ తెలుగు ప్రజల భాషా గౌరవం, ఆత్మగౌరవం కోసం తన ప్రాణాలను అర్పించిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. ఆయన చేసిన 58 రోజుల నిరాహార దీక్ష తెలుగు జాతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచే త్యాగమని తెలిపారు. తెలుగు జాతికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన మహనీయుడు పొట్టి శ్రీరాములు త్యాగం ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి, తెలుగు ప్రజలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని తెలిపారు. త్యాగం ప్రతి తరానికి స్ఫూర్తి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే పార్టీగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నిర్మించిన "స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్" తెలుగు ప్రజల తరపున ▶మిగతా 4లో

**(షణ్ముఖ వెలుగు, కొండపి, మార్చి 16)**

వేసవి కాలం మొదలై ఎండలు పెరుగుతున్నందున బాటసారులు, సింగరాయకొండ పట్టణ వాసులు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహార్తిని తీర్చే ఉద్దేశంతో సింగరాయకొండ పోలీస్ వారి ఆధ్వర్యంలో సింగరాయకొండ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం

### ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు



సోమవారం ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేసవి కాలంలో వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే సామాన్య ప్రజలు, పాదచారులు, అలాగే వివిధ పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు ▶మిగతా 4లో

# అమరజీవి పొట్టి శ్రీరాములుకి ఘన నివాళులు







అమరజీవి పొట్టి శ్రీరాములుకి అర్పించిన ఘన నివాళి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పి రాజబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి బి సిహెచ్ ఓబులేసు, నగర మేయర్ గంగాడ సుజాత, ఉడా చైర్మన్ షేక్ రియాజ్, ఏపి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ముప్పవరపు సుచిత్ర, డిసిఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి, మాల కార్పొరేషన్ చైర్మన్ పి విజయ్‌కుమార్, బండారు మదన్, తాత ప్రసాద్, గోగినేని రామారావు, గుంటూరు రాంబాబు, పేర్ల రమేష్, రమణారెడ్డి, అధికారులు, కూటమి నాయకులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## వాహనాలకు చెల్లించాల్సిన త్రైమాసిక పన్నులు చెల్లించాలి

### ఒంగోలు ఉప రవాణా కమిషనర్ అర్ సుశీల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని లారీ, టిప్పర్, ట్రైలర్స్, బస్సు, మ్యాక్సీ క్యాబ్, మోటర్ క్యాబ్, ట్రాక్టర్ , ట్రైలర్స్ వాహన యజమానులు వాహనాలకు చెల్లించాల్సిన త్రైమాసిక పన్నులు వెంటనే చెల్లించాలి ఒంగోలు ఉప రవాణా కమిషనర్ అర్ సుశీల ఓ ప్రకటనలో కోరారు. అలాగే మోటార్ వాహన తనిఖి అధికారులు కేసులు వ్రాసి (విసిఅర్) చలానా కట్టకుండా ఉన్న వాహనముల యజమానులు వెంటనే అపరాధ రుసుమును చెల్లించగలరు లేనిచో వాహనములను సీజ్ చేయబడును. ఇందుకోసం మోటార్ వాహన తనిఖీ అధికారులు మరియు సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులచే ప్రత్యేక టీం ఏర్పాటు చేయడమైనది. కావున వాహన యజమానులు ప్రభుత్వం వారికి చెల్లించవలసిన పన్ను బకాయిలు, పెండింగ్ కేసులకు సంబంధించిన అపరాధ రుసుమును వెంటనే చెల్లించవలసినదిగా కోరడమైనది. ప్రతి ఒక్క వాహనదారుడు పన్నులు చెల్లించి ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, టాక్స్ అన్నింటిని కూడా వాలిడిటి లో పెట్టుకుని వాహనములు నడుపవలెను. వాహనము నడుపు చోదకుడకు ఖచ్చితముగా సంబంధిత డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండవలెను. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి రహదారి భద్రతా నియమాలను ఖచ్చితముగా పాటించవలెను. పై సూచనలను ఖచ్చితముగా పాటించవలసినదిగా కోరడమైనది. తేదీ 16.03.2026 నుండి జిల్లా అంతటా మోటార్ వాహన తనిఖీ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టి ఫిట్నెస్ సర్టిఫికెట్, టాక్స్, పర్మిట్, ఇన్సూరెన్సు, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్, రహదారి భద్రతా నియమాలను పాటించని వాహనములకు అపరాధ రుసుము విధించి వాహనములు సీజ్ చేయబడునని తెలిపారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 16)

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ పి సుజాత మాటాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆసియాసాధనకు ప్రతి ఒక్కరు అంకితం కావాలని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలను సైతం త్యజించి ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చిపెట్టిన ఘన కీర్తి ఆయన సొంతమని తెలిపారు. అందుకే అమరజీవిగా అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా గాంధీ అభిమానిగా ఆయన ప్రజలకు అందించిన సేవలు మరువలేని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సతీష్, ఏవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మార్చి 16)

మండల కేంద్రమైన తర్లు పాడులోని స్థానిక పొట్టి శ్రీరాములు పార్క్ ఆవరణలో, మండలంలోని జగన్నాధపురం ప్రాథమిక పాఠశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, జగన్నాధపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేవీ జగన్ బాబు ల ఆధ్వర్యంలో శ్రీరాములు జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు కే జగన్ బాబు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జవ్వాజి విజయభాస్కరరావు, కార్యదర్శి కే రవికుమార్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు మంచి క్రమశిక్షణ, పట్టుదల, అకుంఠిత దీక్ష, ధైర్య సాహసాలు కలవారన్నారు. ఏ కొద్దిమందిలో ఉన్న మనకు స్వాతంత్రం ఇంకా ముందే వచ్చేదని అంటుండేవారన్నారు. పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితమే మన తెలుగువారికి 1953 అక్టోబర్ 1న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. అలాంటి గొప్ప మహనీయుని జయంతి ఈ రోజు మనం జరుపుకుంటున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయులు జగన్ బాబు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జవ్వాజి విజయ భాస్కర్‌రావు, కస్సెట్టి రవికుమార్‌లు తెలియజేశారు. ఆయన త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఎం అనూష, మండల ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించండి




కావడంతో ట్రాఫిక్ రద్దీ పట్టణంలో విపరీతంగా పెరిగిందన్నారు. పోలీస్ శాఖ వారి వినతి మేరకు రూ.20 లక్షలతో ఈ ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. వాహనదారులు తగు జాగ్రత్తలతో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తూచా తప్పకుండా ఫాలో కావాలని, క్రాస్ లైన్ వంటి పనులు చేయవద్దన్నారు. తద్వారా పట్టణంలో ట్రాఫిక్‌ను నియంత్రించవచ్చని వాహనదారులను కోరారు.



## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం



చేసినట్లు తెలిపారు. ఎండల ప్రభావం రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో సింగరాయకొండకు వచ్చే గ్రామాల ప్రజలు చల్లటి తాగునీటి కోసం ఈ చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ ప్రజా సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తుందని, ప్రజలకు వివిధ రూపాల్లో సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సింగరాయకొండ పోలీసులు సేవాదృక్పథంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇందుకు కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం పై పరిసర ప్రాంతాల పట్టణ ప్రజలు, చిరువ్యాపారులు, కూలీలు సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్పీకి, పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఎస్ఐ మహేంద్ర, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చరిత్ర మరువలేని మహా మనిషి

నేడు ఆంధ్ర రాష్ట్ర రాజధాని అయిన అమరావతిలో 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి సోమవారం ప్రారంభోత్సవం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వంటగ్యాస్ సరఫరాకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు

గ్యాస్ ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా జిల్లా పౌర సరఫరా శాఖ ఆధ్వర్యంలో కంట్రోల్ రూంను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కువగా బుకింగ్ సర్వర్ స్లోగా ఉందని ఫిర్యాదులు రావడం జరిగిందని, కంట్రోల్ రూంకు వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. క్షేత్ర స్థాయిలో గ్యాస్ డీలర్లతో మాట్లాడుతూ ఎంత స్టాక్ వస్తున్నది, ఎంత స్టాక్ పంపిణీ జరుగుచున్నది అనే విషయాన్ని ప్రతి రోజు పర్యవేక్షించడంతో పాటు సంబంధిత స్టాక్ రిజిస్టర్లను కూడా పరిశీలిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. గృహ అవసరాలకు వాడే గ్యాస్ సిలిండర్లు వాణిజ్య అవసరాలకు వినియోగించకుండా హోటళ్లను, రెస్టారెంట్లను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో ఎల్పీజీ గృహ వినియోగదారులకు గ్యాస్ ఇబ్బందులు లేకుండా పౌర సరఫరాల శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.

## మీలాగా తప్పులు చేసిన వారిని పక్కన పెట్టుకోం

వెంటనే నోటీసులు జారీ చేసిందన్నారు. పూర్తి స్థాయిలో నిజం తేలే వరకు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనవద్దని ఈ పాటికే పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసిందన్నారు. మీలాగా తప్పులు చేసే వారిని వెంట తిప్పుకునే పార్టీ టిడిపి కాదన్నారు. తల్లి, చెల్లిని రోడ్డు పాలు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. బాబాయ్‌ని చంపి వక్రీకరించారన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని మంత్రి స్వామి అన్నారు.

## 11 భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

### నాలుగు లేబర్ కోడ్‌లు అమలు నిలిపివేయాలని కోరుతూ ఏసీఎల్‌కి మెమోరాండం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

ఐఎఫ్‌టియు జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్ లు అమలు నిలిపివేయాలని, భవన నిర్మాణ కార్మికులకు 11 సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఆర్ మోహన్ డిమాండ్ చేశారు. సోమవారం ఐయఫ్‌టియు రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు ఒంగోలు కార్మిక శాఖ అధికారికి ఐయఫ్‌టియు జిల్లా కార్యవర్గం మెమోరాండం సమర్పించింది. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఆర్ మోహన్ మాట్లాడుతూ కేంద్రంలోని ఫస్ట్ మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకొచ్చి ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమలు చేస్తుందని, ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమలులోకి తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లు అమలు నిలిపివేయాలని, అలాగే చంద్రబాబు ప్రతిపక్షంలో ఉండగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేసి వారి అభివృద్ధికి తోడ్పడుతామని హామీ ఇచ్చారు. అధికారంలో కూర్చి రెండు నెలలు పూర్తి కావస్తున్న ఇచ్చిన మాట ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయలేదు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కారు. భవన నిర్మాణ కార్మికుల పోరాట ఫలితంగా మార్చి 1వ తేదీ నుంచి 3 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు సర్కులర్ జారీ చేశారు. నిజానికి గతంలో భవన నిర్మాణ కార్మికులకు 11 సంక్షేమ పథకాలు అమలు జరిగేవి. మార్చి 1వ తేదీన విడుదల చేసిన సర్క్యులర్‌లో మూడు సంక్షేమ పథకాలు మాత్రమే పేర్కొన్నారు. ప్రమాదానికి గురై మరణించిన భవన నిర్మాణ కార్మికుడికి గతంలో ఐదు లక్షలు పరిహారం చెల్లించేవారు. ప్రస్తుతం ఆ ప్రమాద బీమా గురించి ఈ సర్క్యులర్‌లో ఎలాంటి ప్రస్తావన లేదు, అలాగే భవన నిర్మాణ కార్మికుడు యాక్సిడెంట్ కు గురై ఆసుపత్రిలో చేరితే మూడు నెలలకి గతంలో 9,000 రూపాయలు పరిహారంగా ఇచ్చేవారు ప్రస్తుతం ఆ ప్రస్తావని లేదు, గతంలో భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు స్కాలర్ షిఫ్ లు మంజూరు చేసేవారు, ప్రస్తుత సర్క్యూలర్ లో ఆ ప్రస్తావన లేదు, అలాగే గత ఏడు సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా 42 వేల భవన నిర్మాణ కార్మికుల క్లైమ్ లు పెండింగ్ లో ఉన్నాయి, అంతేకాకుండా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు ఇచ్చే పరిహారం కూడా పెంచలేదు, తెలంగాణలో ప్రమాదానికి గురై మరణించిన భవననిర్మాణ కార్మికుడికి 10 లక్షల రూపాయలు పరిహారంగా ఇస్తున్నారు, సహజ మరణానికి గురైన భ వ న నిర్మాణ కార్మికుడికి రెండు లక్షల రూపాయలు ఇస్తున్నారు,అందువలన రాష్ట్ర ప్రభుత్వం 11 సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు కార్మికులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆర్ మోహన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐయఫ్‌టియు జిల్లా నాయకులు కామ్రేడ్ కే రామకృష్ణ, సిహెచ్ నరసింహారావు, వై రామ్మోహన్, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు వై చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

## పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, సాఫీగా జరగడానికి పోలీస్ శాఖ తరపు నుండి అన్ని కట్టుదిట్టమైన చర్యలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

మార్చి 16 నుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతున్న నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఉన్న పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు చేస్తూ, కేంద్రాల సమీపంలో ఎవరూ గుంపులుగా గుమికూడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు డ్రోన్‌ల ద్వారా నిఘా ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు మరియు పరీక్షలకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతరులు ఎవరూ ఉండకుండా పర్యవేక్షిస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లో, చుట్టుపక్కల ప్రాంతాల్లో



పరీక్షలు ముగిసేంతవరకు జిరాక్స్, ప్రింటింగ్ సెంటర్లు మూసివేయించే విధంగా కూడా చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షలు కొనసాగుతున్నంతసేపు మొబైల్ పెట్రోలింగ్ బృందాలు నిరంతరం ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల సమయంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షలు ముగిసిన అనంతరం ప్రశ్నపత్రాల తరలింపు మరియు సమాధాన పత్రాలను



డిపాజిట్ చేయుటకు పటిష్టమైన ఎస్కార్ట్ ఏర్పాటు చేశారు. ప్రతిరోజు పరీక్షలు పూర్తయ్యేవరకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా, సాఫీగా జరగేందుకు పోలీస్ శాఖ తరపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.









# పొట్టి శ్రీరాములుకు ఘననివాళి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 16)

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను కందుకూరు పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పెద్దబజారులో గల పొట్టిశ్రీరాములు విగ్రహానికి సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు సహా పలువురు పార్టీ నేతలు, ఆర్యవైశ్య సోదరులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలన్న సంకల్పంతో 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఎలాంటి పదవిలో లేకపోయినప్పటికీ, ప్రజల మేలుకోరి జీవితాన్ని ఫణంగా పెట్టారని అన్నారు. ఆయనను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సబ్ కలెక్టర్ కోరారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లేశ్వరరావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగానికి గుర్తుగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, రాజధాని అమరా వతిలో 58 అడుగుల భారీ కాంస్యవిగ్రహాన్ని, స్మృతివనాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు జీవితం మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల టీడీపీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి వెంకట సుధీర్, డాక్టర్ మల్లికార్జున కాకుమాని ప్రవీణ్, మురారిశెట్టి శ్రీకాంత్, కోట కిషోర్, కోట నరసింహం, టిఎస్ శ్రీను, వేమూరి సుధాకర్, దేసు వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకటేశ్వర్లు, తట్టవర్తి శివ, కంకణాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కంద్రా మాల్యాద్రి, షేక్ రూబీ, గొంది నరసింగరావు, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు శ్రీనివాసరావు, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు, ముచ్చు వేణు, చుండూరి శ్రీను, మేడా మల్లికార్జున, గుమ్మా శివ, భవనాసి వెంకటేశ్వర్లు, మచ్చా మనోహర్, అన్ని వార్డుల అధ్యక్షులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# బుడ్డపల్లిలో “రైతన్న మీకోసం”

# రైతు లేనిదే రాజ్యం లేదు

## ఇది రైతు ప్రభుత్వం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మార్చి 16)

ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం, రైతులేనిదే రాజ్యం లేదు, రైతేదేశానికివెన్నెముక, రైతులను కోటీశ్వరులను చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బుడ్డపల్లి గ్రామంలో సోమవారం ఉదయం రైతన్న మీకోసం కార్యక్రమం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ ఈ ప్రభత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అన్నారు. రైతు సోదరుల కళ్ళలో ఆనంద భాష్పాలను చూడాలని, వారిని కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరిగి రెండో విడత ప్రజా సమస్యల పై ఇంటింటికి అధికారులు తిరిగి సర్వే నిర్వహించాలన్నారు. అధికారులు గ్రామంలోని అందరి ఇళ్లకు వెళ్లి రైతు సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని వాటిని నమోదు చేసుకుని వాటన్నింటిని ప్రభుత్వానికి వెంటనే చేరవేయాలన్నారు. గత ప్రభుత్వం హయాంలో రైతు భరోసా కింద సంవత్సరానికి రూ.13,500 చెల్లిస్తే ప్రస్తుతం ఇటీవల మూడో విడత అన్నదాత సుఖీభవ నిధులు రైతుల బ్యాంకు ఖాతాలలో సంవత్సరానికి ప్రతి రైతుకు రూ.20 వేలు రైతులు ఖాతాలో జమ చేస్తున్నామని, ఇది రైతు ప్రభుత్వమన్నారు. ప్రతి రైతు తమ పొలాల్లో



పంట మార్పిడి పద్ధతులు పాటించాలని తద్వారా వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెంచవచ్చన్నారు. మార్కాపురం ప్రత్యేక జిల్లాతో మన బతుకులు బంగారు బతుకులుగా మారుతాయన్నారు. త్వరలో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని పూర్తిగా ఆర్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. భవిష్యత్తులో కూడా మార్కాపురం జిల్లా అన్ని విధాల అభివృద్ధి పదంలో పయనించాలంటే రాబోయే రోజుల్లో మీ అందరి ఆశీర్వాదాలు పనిచేస్తున్న నాయకుల పై పుష్కలంగా ఉన్న ఎడల అన్ని విధాల రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు, రైతు సోదరులు, ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# విద్యా వ్యవస్థలో ప్రతి ఒక్కరు క్రమశిక్షణ మెలగాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 16)

విద్యా వ్యవస్థలో ప్రతి ఒక్కరు క్రమశిక్షణ మెలగాలని, అప్పుడే అభివృద్ధి మొదలవుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. విద్యారంగం, గ్రామ వార్డు సచివాలయాల పనితీరుపై జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు, ఎండిఓలతో వీక్షణ సమావేశం సోమవారం స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో నూరు శాతం విద్యార్థుల హాజరు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో 1,415 ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయన్నారు. అందులో 5,041 మంది ఉపాధ్యాయులు పనిచేస్తుండగా 90శాతం హాజరు ఉండడంపై ఆరా తీశారు. ఒక లక్ష 30 వేల 983 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. విద్యార్థుల హాజరు 89శాతం ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. హాజరు శాతం తక్కువగా ఉండడంపై సంబంధిత ఎంఈఓలను ఆయన నిలదీశారు. విద్యార్థుల బయోమెట్రిక్ నవీకరణ ప్రక్రియ జాప్యంపై ప్రశ్నించారు. చిన్నగంజాం మండలంలో గడిచిన మూడు నెలలుగా పని తీరు బాగోలేదని, పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యాశాఖ అధికారులు విధిగా సమయపాలన పాటించాలి, తప్పనిసరిగా క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. గైర్హాజర్ నివారించాలని పలు సూచనలు చేశారు. సచివాలయాల పరిధిలో చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. 4,600 కుటుంబాల సర్వే నేటికీ పెండింగ్ లో ఉండడంపై నిలదీశారు. మంగళవారం నాటికి సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రజల ఈ కేవైసీ ప్రక్రియ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. 3,522 ఈకేవైసీ పెండింగ్ తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ అవార్డు సచివాలయాల సిబ్బంది హాజరు నూరు శాతం ఉండాలన్నారు. కర్లపాలెం మండలంలో సిబ్బంది హాజరు తక్కువగా ఉండడం ఏమిటని ప్రశ్నించారు. పద్ధతి మార్చుకోకపోతే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఏపీ సేవ నగదు తక్షణమే ప్రభుత్వ ఖజానాకు చేర్చాలని సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశాలు డిఈఓ శ్రీనివాస్ సింగ్, సచివాలయాల ఇంచార్జి విజయలక్ష్మి, జిల్లా కోఆర్డినేటర్ పి.యశ్వంత్, ఎండిఓ లు, ఎంఈఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారెడ్డిపల్లి పాఠశాలలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మార్చి 16)

మండలంలోని చెన్నారెడ్డి పల్లి ఉన్నత పాఠశాలలో, మోడల్ ప్రైమరీ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్, అవతరణ కోసం, భాషా ప్రయుక్తరాష్ట్రాల ఏర్పాటులో భాగంగా 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమర జీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి పల్లి గ్రామ నివాసి, మార్కాపురం నకు చెందిన బిజెపి మాజి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ మోర్చా ట్రెజరర్ బొంతల కృష్ణ, ధర్మ పత్ని కుసుమాంబ వారి తల్లిదండ్రులు బొంతల చెంచయ్య, వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఆదియోగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలకలు, ప్యాడ్స్ పంపిణీ చేశారు. అదే విధంగా ఉన్నత పాఠశాలలో 6 నుండి 9వ తరగతి విద్యార్థులందరికీ పరీక్ష అట్టలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. బొంతల కృష్ణ వారి దంపతులను ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రవి శేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం భారతిదేవి ఘనంగా సన్మానించారు. విద్యార్థులందరికి బిస్కెట్స్, స్వీట్స్, అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహారావు, పెరుమాళ్ళ కోటి మోహన్, చంద్రశేఖర్‌రెడ్డి, రమేష్, కిషోర్, ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి దేవి, సుభాషిణి, ఇందిర, ప్రసన్న కుమారి, అంగన్వాడీ టీచర్స్, నాగమణి, గ్రామ పెద్దలు పేరం లక్ష్మణరావు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# అస్పృశ్యత పై పోరాడిన “అమరజీవి” స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైజ్‌గా

# అమరజీవి విగ్రహ ఏర్పాటు పై హర్షం



## పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమంలో దళిత నేత నీలం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

అంటరానితనానికి వ్యతిరేకంగా స్వతంత్రానికి పూర్వం ఉద్యమించిన సామాజిక చైతన్యమూర్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా కూటమి ప్రభుత్వం పొట్టి శ్రీరాములకు స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైజ్ పేరుతో అమరావతిలో 58 అడుగుల కాంచ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఒంగోలులోని తాతా బిల్డింగ్స్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలు దళిత సంఘాలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1901 మార్చి 16వ తేదీన పూర్వపు ప్రకాశం జిల్లా పిసీపల్లి మండలం పడమటి పల్లి అనే కుగ్రామంలో వైశ్య కులంలో జన్మించారన్నారు. పొట్టి శ్రీరాములు విద్య వివిధ ప్రాంతాలలో జరిగిందని చివరకు మద్రాసులో జీవితం ముగిసిందన్నారు. పొట్టి శ్రీరాములు క్విట్ ఇండియా ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం ఉద్యమంలో కీలకంగా ఈ రాష్ట్రంలో పాల్గొన్నారు అన్నారు అలాగే సమాజంలో సాంఘిక దురాచారమైన అస్పృశ్యత నివారణ కొరకు హరిజనుల ఆలయ ప్రవేశం కొరకు సవర్ణ కులాలపై తిరుగుబాటు చేశాడన్నారు. హరిజనుల విద్యాభివృద్ధికి వారి సామాజిక హక్కుల కోసం ఉద్యమించాడన్నారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగుజాతి పడుతున్న అవమానాలను వ్యతిరేకిస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేసి 58వ రోజున అమరజీవి అయినా పొట్టి శ్రీరాములు త్యాగం చరితార్థం అన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతో తెలుగు మాట్లాడే వారికి 1953 నవంబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. అమరజీవి ప్రాణత్యాగంతో భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కేంద్రం మొగ్గ చూపిందన్నారు. ఆ విధంగా కన్నడ, ఒడిశా, మహారాష్ట్ర లాంటి చాలా రాష్ట్రాలు భాష ప్రాతిపదికన ఏర్పడ్డాయి అన్నారు. ఆంధ్ర రాష్ట్రం నిజాం పాలన నుండి విముక్తి అయిన తెలంగాణ ప్రాంతాన్ని కలుపుకొని మరల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా 1956 లో హైదరాబాదు రాజధానిగా ఏర్పడిందన్నారు. ఈ విధంగా భాష ప్రయుక్త రాష్ట్రాలకు అమర జీవి ఆత్మార్పణతో తెలుగుజాతి ఆంధ్రప్రదేశ్ గా ఏర్పడటం చారిత్రక విజయం అన్నారు. అమరజీవి 125 వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 58 రోజులు ఆమరణ దీక్ష చేసి ఆత్మార్పణ చేసిన పొట్టి శ్రీరాములకు నివాళిగా 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయటం అభినందన నియమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు దారా అంజయ్య కాకుమాను రవి పట్రా బంగారం వేలూరి శ్రీనివాసరావు, దేవరపల్లి గోపి రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు బ్యారన్ దగ్ధం రూ.12 లక్షల మేర ఆస్తి నష్టం

## అయోమయంలో రైతు సోదరులు రైతు పక్షపాతి అయిన కూటమి ప్రభుత్వం నష్టపోయిన రైతు సోదరులను ఆదుకోవాలని ఆవేదన



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మార్చి 16)

రాత్రనకా, పగలనక, అతివృష్టి, అనావృష్టి లాంటి ఎన్నో విపత్తులను ఎదుర్కొంటూ పీకల్లోతు అప్పుల ఊబిలో మునిగిపోయి ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా బాధపడటమే కాక చంటిబిడ్డలను సైతం ఇండ్ల వద్దనే ఉంచి కుటుంబీకులందరూ విషసర్పాలను సైతం లెక్కచేయకుండా పొలాల్లోనే రాత్రింబవళ్లు నివాసముంటు కంటి మీద కునుకు లేకుండా అనాది నుండి భూమమ్మను నమ్ముకుని వ్యవసాయం చేసుకుంటూ జీవన పయనం కొనసాగిస్తున్న ఆ పేద కుటుంబం పై అగ్నిదేవుడికి ఏమాత్రం కనికరం లేకుండా వ్యవసాయమే తమ ప్రాణంగా భావించి బతుకుతున్న ఆ కుటుంబం, ఈ ఏడాది అప్పులు ఊబి నుండి విముక్తి పొందే సమయంలో అగ్నిదేవుడు ఒక్కసారిగా కబళించి ఆ కుటుంబాన్ని మరింత అప్పుల పాలు చేసిన సంఘటన మండల కేంద్రమైన తర్లుపాడులో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. మండల కేంద్రమైన తర్లుపాడు, కోటలో నివసిస్తున్న చేతుల చిన్న వెంకటేశ్వర్లు, మాలకొండయ్య, సంపూర్ణలక ఉమ్మడి కుటుంబానికి స్థానిక నాయుడుపల్లె కాలనీలో ఒక పొగాకు బ్యారన్ కలదు. ప్రతి ఏడాది మాదిరిగానే అల్లిన పొగాకు కర్రలను సుమారు 1200 కర్రను బ్యారన్లోకాల్పు చేయడం జరిగింది. ఈ తరుణంలో అల్లిన పొగాకు 1200 కర్రను క్యూరింగ్ నిమిత్తం ఉంచడం జరిగింది. క్యూరింగ్ సమయంలో ప్రమాదవశాత్తు ఆకురాలి పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి బ్యారన్ మొత్తం అగ్నికి ఆహుతయిందని ఈ ప్రమాదంలో సుమారు రూ.12 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోయారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక రైతు సోదరులు వెంటనే మార్కాపురం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు వారి వంతు మిగుల ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే బ్యారన్‌లోని పొగాకు పూర్తిగా మంటల్లో కాలి బూడిదపాలైపోయింది. ఆరుగాలం శ్రమించి పండించిన పొగాకు చేతికి దక్కుతుంది లే అనుకునే లోపు క్యూరింగ్, సమయంలో అగ్నికి ఆహుతవ్వడంతో పాటు, బ్యారన్ కూడా పూర్తిగా శిథిలమవడంతో ఉమ్మడి కుటుంబానికి చెందిన రైతుసోదరులు కన్నీరుమున్నీరుగా వినిపిస్తున్నారు. పీకల లోతు అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఈ రైతుసోదరులను కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.





# పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించిన ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలను అర్పించిన భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పడమటపల్లిలో గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారని తెలిపారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుండి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు కఠోర సంకల్పంతో 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తన ప్రాణాలను అర్పించారని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకై అహింసాయుత సత్యాగ్రహం ద్వారా ఆత్మబలిదానం చేసి, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం అవతరణకు మాత్రమే కాకుండా భారతదేశంలో భాషాప్రాయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కూడా కారణభూతుడయ్యారని తెలిపారు. గాంధీ మార్గంలో నడుచుకుంటూ అనేక ఉద్యమాలలో ప్రముఖ పాత్ర వహించారని, సత్యం, అహింస అనే ఉన్నత ఆశయాలతో హరిజనుల ఉద్ధరణకు కృషి చేశారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుకు వెళ్లారన్నారు. ఆయన జీవితం నేటి తరానికి మార్గదర్శకంగా నిలిచి భవ్యమైన, భావోన్నత భవిష్య నిర్మాణానికి ప్రేరణగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రం, దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఒంగోలు రూరల్ సీఐ శేషగిరి రావు, కందుకూరు సీఐ అన్వర్ భాష, సంతమాగులూరు సీఐ కె.వెంకటరావు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ఆర్ఐ రమణారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# మహిళ పై హత్యాయత్నం కేసు నమోదు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 16)

ఒక మహిళపై ఓ వ్యక్తి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చిన్నగంజాం పోలీసు స్టేషన్ పరిధిలోని మోటుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రమేష్ అందించిన వివరాల మేరకు వేటపాలెం మండలం రామన్నపేట గ్రామానికి చెందిన పేరం నాగలక్ష్మి (45) అనే మహిళ చిన్నగంజాం మండలములోని మోటుపల్లి గ్రామానికి చెందిన పొగడదండ శ్రీనివాసరావుతో అక్రమ సంబంధం కలిగివుంది. సోమవారం ఉదయం సమయంలో మోటుపల్లి గ్రామ శివారు నందు పొగడదండ శ్రీనివాసరావు నాగలక్ష్మి పై కత్తితో ఆమెపై దాడి చేసి హత్యా ప్రయత్నము చేయగా రక్త గాయాలయ్యాయి. సదరు విషయమై చిన్నగంజాం పోలీసు స్టేషను నందు కేసు నమోదు అయినట్లు, తదుపరి దర్యాప్తు చేస్తున్నట్లు చిన్నగంజాం ఎస్ఐ రమేష్ తెలియజేశారు.



# మహిళలు ఆర్థికంగా బలపడితేనే సమాజ అభివృద్ధి

## పుల్లలచెరువు ఎస్సీ సెంటర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మార్చి 16)

పుల్లలచెరువు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ సెంటర్‌లో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళల అభ్యున్నతి, సమాజంలో వారి పాత్ర, ఆర్థిక స్వావలంబనపై అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త హెప్సీబా మాట్లాడుతూ మహిళలు నేడు ప్రతి రంగంలో ముందంజలో నిలుస్తున్నారని తెలిపారు. కుటుంబ బాధ్యతలతో పాటు సమాజ అభివృద్ధిలో కూడా మహిళల ఎ ాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితేనే కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు పొదుపు అలవాటు పెంపొందించుకోవాలని, చిన్న చిన్న వ్యాపారాల ద్వారా ఆదాయం సంపాదిస్తూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అలాగే విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల విషయంలో మహిళలు మరింత చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి సమానత్వం కోసం కృషి చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు ఐక్యతతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుజాత, బేబీ రాణి, లక్ష్మీ దేవి, నాగకుమారి, సుమలత, పద్మ బాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్య శిక్షణా కేంద్రం ఏర్పాటు పై పార్లమెంటులో మాట్లాడిన మాగుంట



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నైపుణ్య శిక్షణా కేంద్రం ఏర్పాటు పై మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అపారంగా అభివృద్ధి చెందుతుందని, ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు మరియు పునరుత్పాదక శక్తి వంటి సాకేతిక రంగాలలో ఆంధ్రప్రదేశ్ త్రాస్త్రంలో బాగా అవకాశాలు వున్నాయన్నారు. ఈ అవకాశాల సద్వినియోగానికి, యువతకు సాధికారత కల్పించుటకు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. దానికి కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ (స్వతంత్ర) సహాయక మంత్రి, జయంత్ చౌదరి సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో యువతకు మెరుగైన నైపుణ్యాలను అందించడానికి ప్రత్యేకంగా కృషిచేస్తున్నారని చెప్పారు. ప్రధానమంత్రి సేతు పథకం క్రింద రూ.60,000 కోట్లతో దేశ వ్యాప్తంగా ఇదు నైపుణ్య శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయబడునని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో నూతన నైపుణ్య శిక్షణా కేంద్రం ఏర్పాటుకు భూమిని కూడా రాష్ట్రం కేటాయించిందని, ఈ కేంద్రం పరిధిలోకి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణా రాష్ట్రం కూడా వస్తుందని కేంద్ర మంత్రి మాగుంట శ్రీనివాసులురెడ్డికి తెలియజేశారు.

# బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్ పీవీ టీకా



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 16)

స్థానిక ప్రాథమిక వైద్యశాలలో సోమవారం వైద్య అధికారి కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమంలో నిర్వహించారు. కృష్ణ చైతన్య మాట్లాడుతూ సోమవారం 16 మంది బాలికలకు గర్భాశయం ఒక క్యాన్సర్ వ్యాక్సిన్ ఇవ్వటం జరిగిందని తెలిపారు. రాబోవు మూడు నెలల్లో కాలంలో ప్రాథమిక వైద్యశాల నందు ప్రతిరోజు వ్యాక్సిన్ కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వి పుల్లారావు, ఎంపీడీవో డాక్టర్ పి సుజాత, వైద్య అధికారులు రవి కిరణ్, మల్లికార్జున, శ్రీకాంత్, ఎంఈఓ రవిచంద్రబాబు, నీటి సంఘం అధ్యక్షులు మండవ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలి

## అధికారులకు సూచించిన జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 16)

ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. పిజిఆర్ఎస్‌లో నమోదైన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. తన పరిధిలో ఉన్న వాటికి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. కొన్ని పరిశీలన మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులకు పురమయించారు. అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులకు ఆమె పలు సూచనలు చేశారు. "రైతన్న మీకోసం" కార్యక్రమాలను జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. ప్రారంభ సూచికగా వ్యవసాయ శాఖ రూపొందించిన కరపత్రాలు, గోడపత్రాలను ఆమె విడుదల చేశారు. 16వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు 17, 18, 23, 24, 25 తేదీన ముగుస్తోందన్నారు. ఆరు రోజుల పాటు గ్రామాలలో నిర్వహించే ఈ కార్యక్రమాలు రైతన్నలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు, పెట్టుబడులు-పరిశ్రమలు, సంక్షేమ నుంచి సంపాద సృష్టించే దిశగా రైతులు అడుగులు వేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రైతులకు బహుళ ప్రయోజనాలు కల్పించడం, చైతన్య పరచడం కొరకు ఈ కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. గ్రామ సచివాలయాల స్థాయిలో ఎనిమిది మందితో బృందాలను నియమించాలన్నారు. ప్రతిరోజు ప్రతి బృందం 30 గృహాలను లక్ష్యంగా నిర్దేశించుకుని సందర్శించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. రైతు సేవ కేంద్రాల స్థాయిలో ఈ కార్యక్రమాలు విరివిగా చేపట్టాలన్నారు. ప్రతిరోజు జిల్లా రెవెన్యూ అధికారి జిల్లా పర్యవేక్షించాలని ఆమె సూచించారు. అనంతరం జాతీయ పశు వ్యాధి నియంత్రణ టీకాలు ఈరోజు నుండి ఏప్రిల్ 29వ తేదీ వరకు జరుగుతాయన్నారు. పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరి కార్మికులకు విముక్తి
# దళిత బహుజన రిసోర్స్ సెంటర్ స్వచ్ఛంద సంస్థ కృషి



## బాండెడ్ వర్కర్స్ కి అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
## జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 16)**

ప్రకాశం జిల్లా కురిచేడు మండలం వి.వై కాలనీకి చెందిన చెంచు గిరిజన కుటుంబాలకు చెందిన 29 మంది బాండెడ్ లేబర్ కార్మికులు నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం కల్వకుర్తి రోడ్డుకు సమీపంలో ఉన్న ఒక బొగ్గు బట్టీలో గత పది సంవత్సరాలుగా బానిస కార్మికులుగా పనిచేయించబడుతున్నట్లు సమాచారం అందింది. ఈ సమాచారం అందిన వెంటనే దళిత బహుజన రిసోర్స్ సెంటర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఈ విషయాన్ని ఇండియా లేబర్ లైన్ సంస్థతో కలిసి నాగర్‌కర్నూల్ జిల్లా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ) దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే ఆర్డీఓ ఆదేశాల మేరకు తెలకపల్లి తహసీల్దార్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటైంది. ఎస్ఐ నరేష్ నేతృత్వంలోని పోలీస్ బృందం, జిల్లా కార్మిక శాఖ అధికారి రాజ్‌కుమార్, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి శ్రీశైలం కలిసి సంఘటన స్థలానికి వెళ్లి కార్మికులను విచారించారు. విచారణలో చెంచు, యానాది కుటుంబాలు గత పది సంవత్సరాలుగా బొగ్గు బట్టీలలో బలవంతపు పని చేస్తున్నామని అధికారులకు తెలిపారు. తమను అక్కడి నుండి రక్షించి స్వగ్రామానికి పంపించాలని అధికారులను భావోద్వేగంతో కోరారు. అనంతరం అధికారులు మొత్తం ఆరు కుటుంబాలకు చెందిన పురుషులు, మహిళలు, పిల్లలు కలిపి 29 మందిని బాండెడ్ లేబర్ పరిస్థితుల నుండి రక్షించి, తదుపరి పునరావాస చర్యల కోసం జిల్లా కార్మిక శాఖ మరియు జిల్లా బాలల సంరక్షణ కమిటీకి అప్పగించారు. అనంతరం వారిని సురక్షితంగా వారి స్వగ్రామమైన ప్రకాశం జిల్లా కురిచేడు మండలం వివై కాలనీకి తరలించడం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి బొగ్గు బట్టీ యజమాని లాలు పై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ విజయ్ కుమార్ మరియు ఎస్ఐ నరేష్ తెలిపారు. అనంతరం రక్షించబడిన బాండెడ్ లేబర్ కార్మికులను ఈరోజు ఒంగోలు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తీసుకెళ్లి కలెక్టర్ పి.రాజబాబు ముందు వారి సమస్యలను వివరించారు. కార్మికులకు తక్షణంగా అవసరమైన సహాయం మరియు పునరావాస చర్యలపై కలెక్టర్ స్పందిస్తూ ఈ బాధ్యతలను జాయింట్ కలెక్టర్‌కి అప్పగించారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి కార్మికులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కార్మికుల్లో శివ పార్వతి శివ దంపతులకు జన్మించిన రెండు నెలల పాపకు "ప్రేరణ" అనే పేరు నామకరణం చేయడం జరిగింది. అనంతరం జాయింట్ కలెక్టర్ కల్పనా ఐసిడిఎస్ అధికారులను ఆదేశించి కార్మికులను తక్షణమే వారి గ్రామానికి పంపించేలా చర్యలు తీసుకున్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అల్లాడి దేవకుమార్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం యానాది కమ్యూనిటీకి చెందిన ఇద్దరు బాలికలను బాతులు మేపే యజమాని భారీ నుండి విముక్తి కల్పించడం జరిగింది. ఇది ప్రకాశం జిల్లాలో రెండో కేసు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారి గాయత్రి దేవి సూర్య పేపర్ ప్రకాశం జిల్లా ఇన్చార్జి నాగేశ్వరరావు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ స్టేట్ కోఆర్డినేటర్ హేమలత, ఏరియా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, నాగమణి, ఇండియా లేబర్ లైన్ గుంటూరు జిల్లా ఇన్చార్జి అయాన్ సురేష్ బాబు, ప్రకాశం జిల్లా ఇన్చార్జి ఏ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# 18న శ్రీకృష్ణదేవరాయ "శ్రీ పరాభవ నామ ఉగాది" వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)**

శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో 18వ తేదీ బుధవారం జరుగనున్న శ్రీ పరాభవ నామ ఉగాది మహోత్సవ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా తెలుగువారికి అత్యంత ప్రధానమైన ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ప్రముఖ కళాకారులు, సాహితీ వేత్తలకు శ్రీమతి కుర్రా కోటి సూర్యమ్మ స్మారక జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించటం, కవి సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీకృష్ణదేవరాయ సాహితీ సంస్థ కార్యవర్గాన్ని అభినందించారు. సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ స్థానిక ప్రకాశం భవనం ముందు ఆర్డీవో కార్యాలయ ప్రాంగణము నందు ఉన్న ఎన్టీఆర్ కళాక్షేత్రం లో 18వ తేదీ ఉదయం 9.00 గంటల నుంచి పంచాంగ శ్రవణంతో శ్రీ పరాభవ ఉగాది కవితా మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అన్నారు. తొలుత బాలనాగమ్మ నాటికలోని తిప్పుడు-లచ్చి హాస్య సంవాదం, చందు డాన్స్ అకాడమీ వారిచే వినూత్న సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, కవి సమ్మేళనం కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. అనంతరం జరగనున్న ప్రధాన సభాకార్యక్రమంలో కుర్రా కోటి సూర్యమ్మ స్మారక కళా జీవిత సాఫల్య పురస్కారాన్ని పుష్ప చిత్ర ప్రతి నాయకుడు, ప్రముఖ నటుడు అజయ్ ఘోష్‌కు, పరాభవ నామ ఉగాది ప్రతిభా పురస్కారాలను ఆధ్యాత్మిక, వ్యవసాయ, సాహిత్య, నాటక, సాంస్కృతిక, సేవా రంగాలలో విశేషంగా కృషి చేస్తున్న అళహరి చెంచలరావు, స్వర్ణ శ్రీనివాసులు, కప్పగంతు జయరామయ్య, కొంజేటి వెంకట సురేష్ బాబు, వాకా సంజీవరెడ్డి మిట్నసల శాంతారావు, షేక్ ఇఫ్తేకర్, కనమర్ల పూడి సావిత్రి, బత్తుల అంకిత తదితరులకు అందజేస్తామని ఆయన తెలిపారు. కనుక కవులు కళాకారులు సాహితీవేత్తలు తెలుగు భాషాభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు, ప్రముఖ ఇయన్‌టి వైద్యులు నారపుశెట్టి శ్రీనివాసరావు, శ్రీ నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మిడసల మల్లికార్జునరావు, ఆర్టీసీ అభ్యుదయ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జక్కా సాయిబాబు, శ్రీ లక్ష్మీ కల్చరల్ అకాడమీ అధ్యక్షులు మద్దులూరి వెంకట సుబ్బారావు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గాదంశెట్టి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం జిల్లాకి కాటమరాజు జిల్లాగా నామకరణం చేయాలి




## కాటమరాజు జిల్లా సాధన సమితి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)**

మార్కాపురానికి కాటమరాజు జిల్లాగా నామకరణం చేయాలని కాటమరాజు జిల్లా సాధన సమితి అధ్వర్యంలో సోమవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లాలోని అన్ని యాదవ సంఘాల నాయకులు, యాదవ నాయకులు, రిటైర్డ్ ఎంప్లాయీస్, యాదవ లాయర్లు, యాదవ యువకులు, ప్రజా సంఘాల వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి మిరియం శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ మార్కాపురం జిల్లాకి కాటమరాజు జిల్లాగా నామకరణం చేయాలని, కాటమరాజు జయంతి ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, కాటమరాజు దేవస్థాన ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన, ప్రస్తుత మార్కాపురం జిల్లా ప్రాంతాన్ని పరిపాలించిన యాదవ రాజు అయిన కాటమరాజు పేరు మార్కాపురం జిల్లాకి పెట్టాలనేది ఈ రాష్ట్రంలోని లక్షలాది మంది యాదవుల మరియు కాటమరాజు భక్తుల కోరిక అని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే మార్కాపురాన్ని కాటమరాజు జిల్లాగా నామకరణం చేయాలని కోరారు. త్వరలోనే ప్రభుత్వంలో ఉన్న యాదవ మంత్రులను, పెద్దలను కలిసి వారి ద్వారా ముఖ్యమంత్రికి మా డిమాండ్ చేరే విధంగా ప్రణాళిక చేస్తామని ప్రకటించారు. అనంతరం కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ నాయకులు చల్లా హరి, జనసేన పార్టీ నాయకులు జడా బాలనాగేంద్ర, బంకా చిరంజీవి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, చావలి సుధాకర్ ఓపిడిఆర్ రాష్ట్ర నాయకులు, యర్రాకుల శ్రీనివాసులు అడ్వకేట్, బొట్ల సుబ్బారావు వైసీపీ నాయకులు, అప్పారావు జేఏసీ నాయకులు, చల్లా రాజా, నాగం శేషగిరిరావు, మట్టే రాఘవ, కుట్టుబోయిన కోటి యాదవ్, మల్లెబోయిన రాజు యాదవ్, మిరియం అంజిబాబు బిఎస్‌పి రాష్ట్ర నాయకులు, మోరుబోయిన సురేష్, ఆవుల మహేష్, దొర, పెద్దన్న, దళిత నాయకులు, దాసరి



# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 16)**

అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను బాపట్ల జిల్లా కలెక్టరేట్ న్యూ వీసీ హాల్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మతో పాటు జిల్లా అధికారులు, ఆర్య వైశ్య సంఘాల నాయకులు పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీ ఆశయాలను అనుసరిస్తూ సామాజిక సమానత్వం, దళితుల హక్కులు, సమాజ అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశారని తెలిపారు. భాషా ప్రాతిపదికన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటులో ఆయన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని "త్యాగానికి ప్రతీక"గా ఆవిష్కరించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఆయన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. తాను గతంలో నెల్లూరు జిల్లాలో జాయింట్ కలెక్టర్‌గా పనిచేసినప్పుడు పొట్టి శ్రీరాములు గారి సేవలను మరింతగా తెలుసుకోవడానికి ఆయన నివసించిన ఇంటిని సందర్శించినట్టు కలెక్టర్ వివరించారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని, అంటరానితన నిర్మూలన కోసం దళితుల ఆలయ ప్రవేశానికి ఆయన చేసిన కృషి గొప్పదని అన్నారు. ఆయన త్యాగం ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని, నేటి యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి. గ్లోరియా, బీసీ సంక్షేమ శాఖ డీడీ శివ నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అబ్బులు, కలెక్టరేట్ ఏఓ మల్లిఖార్జునరావు, ఆర్య వైశ్య సంఘాల నాయకులు, జిల్లా కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా అమరావతిలో జరిగిన పొట్టి శ్రీరాములు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని లైవ్‌లో వీక్షించారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 16)**

చిన్నగంజాం మండలంలోని పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు తెలిపారు. సోమవారం మండలంలోని చిన్నగంజాం, కడవకుదురు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. మండలంలోని చిన్నగంజాం, కడవకుదురు జేడ్పి హైస్కూలు నందు ఏర్పాటు చేసిన పరిక్ష కేంద్రల నందు మొత్తం 407 గాను 402 విద్యార్థులు హాజరైనట్లు చిన్నగంజాం జేడ్ప హైస్కూలు సూపర్నెంట్ ఏ ఉమామహేశ్వరరావు తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి అనుకున్న సమయానికి కంటే ముందుగా చేరుకొన్నారన్నరని అన్నారు. కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక వసతులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరిక్ష కేంద్రన్ని తహశీల్దార్ జె ప్రభాకరరావు, ఎంపిడిఓ కె ధనలక్ష్మి, ఎంఈఓ 2 కోటేశ్వరరావు పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ వేటపాలెం ఎఇఓ కె శ్రీనివాసరావు పరీక్ష కేంద్రలను తనిఖీ నిర్వహించారన్నారు. కేంద్రాల వద్ద చిన్నగంజాం పోలీసు సిబ్బంది కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయగా, మెడికల్ సిబ్బంది మెడిసిన్, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధం చేసుకున్నారన్నారు. తాగునీటి సమస్య లేకుండా చేశారని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులు పరీక్షలు రాశారని తెలిపారు.

# కనిగిరిలో ఘనంగా మాజీ సైనికుల సర్వసభ్య సమావేశం

## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కార్యవర్గ నిర్ణయం





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 16)**

స్థానిక పట్టణంలో వింగ్ కమాండర్ కొండల రావు అధ్యక్షతన సోమవారం కనిగిరి నియోజకవర్గ మాజీ సైనికుల సర్వసభ్య సమావేశం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని మాజీ సైనికులు , యుద్ధ వితంతువుల సంక్షేమంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు ఎదుర్కొంటున్న భూమి సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, న్యాయపరమైన చిక్కులు మరియు ఇతర స్థానిక సమస్యలను కార్యవర్గ కమిటీ కూలంకషంగా చర్చించింది. స్థానిక సమస్యల పరిష్కారం కోసం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ని కలిసి విన్నవించాలని కమిటీ నిర్ణయించింది. ముఖ్యంగా అర్హత కలిగిన మాజీ సైనికులకు, యుద్ధ వితంతువులకు టెంపరరీ ఉద్యోగాలు, ఇళ్ల స్థలాలు, సాగు భూమి కేటాయించాలని కోరాలని నిశ్చయించారు. పెన్షన్, ఇతర సైనిక సంక్షేమ పథకాల అమలు కోసం జిల్లా, రాష్ట్ర స్థాయి సైనిక్ సంక్షేమ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు వింగ్ కమాండర్ కొండలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శి ఒసూరి సత్యనారాయణ, జి ప్రతాపరెడ్డి, కోశాధికారి చెన్నకేశవులు, కో ఆర్డినేట్ సభ్యుడు ఆర్ రమేష్, సాంస్కృతిక సభ్యుడు కోమటిగుంట్ల బాబురావు పాల్గొన్నారు. వీరితో పాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ బి కొండలరావు, ఆనందరావు, జి సుదర్శన్, పివిఆర్ రెడ్డి, పెద్ద సంఖ్యలో మాజీ సైనికులు హాజరయ్యారు.

# విద్యార్థులు పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాం

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 16)

జిల్లాలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది లేకుండా మంచి వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా అన్నీ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. సోమవారం ఒంగోలు నగరంలోని పివిఆర్ బాలికల, బాలుర పాఠశాల, గౌతమ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను, ఏర్పాట్లను పరిశీలించి ఏర్పాట్లు పట్ల సంతృప్తిని వ్యక్తం చేసారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా పరీక్షలు నిర్వహించాలని, ఎక్కడా చిన్న లోటుపాట్లు ఉండకూడదని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు జరుగుచున్నవని, అందులో భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 165 పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది లేకుండా మంచి వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా జిల్లా యంత్రాంగం, విద్యా శాఖ అన్నీ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టినట్లు తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొత్తం 165 పరీక్షా కేంద్రాలలో 28,632 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు ఆగుచున్నట్లు కలెక్టర్ వివరించారు. వీరిలో రెగ్యులర్ విభాగంలో 14,289 మంది బాలురు, 14,312 మంది బాలికలు ఉన్నారు. ప్రైవేట్ విభాగంలో 21 మంది బాలురు, పదిమంది బాలికలు ఉన్నారని కలెక్టర్ వివరించారు. ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది లేకుండా మంచి వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా అన్నీ ఏర్పాట్లతో పాటు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బందిని కూడా అవసరమైన మందులతో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా విద్యా శాఖాధికారి రేణుక, తదితరులు పాల్గొన్నారు.





## 10వ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 16)

జిల్లాలో 10 వ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 16 నుండి ఏప్రిల్ 1 వరకు జిల్లాలో 10 వ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా సోమవారం పట్టణంలోని అన్నవరపు వారి ఉన్నత పాఠశాల లో జరుగుతున్న 10 వ తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. జిల్లాలో 10 వ తరగతి పరీక్షలలోఅవకతవకలు,ఇబ్బందులు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్షల కేంద్రాల వద్ద తాగునీరు, ఓ ఆర్ ఎస్,ప్యాకెట్లు,ఏర్పాట్లు చేయాలని, అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని హెచ్ యం ని ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## విద్యార్థులకు ఉచిత చల్లని మంచినీరు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 16)

సోమవారం నుండి ప్రారంభమైన టెన్త్ పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు, కంభం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా చల్లని మినరల్ వాటర్‌ను పంపిణీ చేస్తున్నట్టు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు తన్నీరు బాల రంగారావు చెప్పారు. కంభం పట్టణంలోని ఐదు పరీక్షా కేంద్రాలకు, పరీక్షలు పూర్తయ్యేంతవరకు, మంచినీటిని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి తమతో పాటు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్, డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్, సర్వీస్ ప్రోగ్రామ్స్ చైర్మన్, సయ్యద్ జాకీర్ హుస్సేన్, క్లబ్ కార్యదర్శి, సిరిగిరి వెంకటరావు, కోశాధికారి, పేర్లి గుండయ్య, సభ్యులు, మొగల్ మహబూబ్ బేగ్, నరాల ఈశ్వర్‌రెడ్డి ఆర్థికంగా సహకరిస్తున్నారని తెలియజేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన ఈ మంచినీటి పంపిణీ కార్యక్రమంలో అర్ధవీడు మండల విద్యాశాఖ అధికారి ఎం లక్ష్మీ నాయక్, కంభం బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి అమూల్య, ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ చేసిన ఒంగోలు సిటిజన్ క్లబ్ సభ్యులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా స్థానిక ఒంగోలు లో తాతా బిల్డింగ్స్ దగ్గర ఒంగోలు సిటిజన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శిఖకొల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి స్వాతంత్ర సమరయోధుడిగా పొట్టి శ్రీరాములు ప్రాణాలర్పించారు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఘనంగా చేసుకొనడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెక్రటరీ సినిగేపల్లి నాగంజనేయులు, ట్రెజరర్ వలేటి ఠాగూర్, ఆఫీసర్లు గార్లపాడు బ్రహ్మానందం, గుర్రం రంగనాథ్, చలువది బాలసుబ్రమణ్య, తీషె అమర సత్యం, విస్సం శెట్టిఅనిల్, మరియు ఓషె లు పబ్బిశెట్టి రాజేష్, మరియు దొరడ్ల శ్రీనివాసరావు .చీదెళ్ళఉమా, మరియు మన సిటిజన్ క్లబ్ సభ్యులు కోడూరు శ్రీనివాసరావు, సురేష్, పల్లపోతు జాలయ్య, బియ్యపు సంపత్, నగేష్ గుప్తా, భూమ శ్రీనివాసులు, సభ్యులు ఈ కార్యక్రమానికి వచ్చి జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## సీసీ రోడ్ల ప్రారంభోత్సవం రంజాన్ తోఫా పంపిణీ

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, మార్చి 16)

యర్రగొండపాలెం పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లింలకు యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు డబుల్ ధమాకా శుభవార్త అందించారు. పట్టణంలోని జామియా మసీదు ఆవరణలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను గూడూరి ఎరిక్షన్ బాబు ముస్లిం మత పెద్దలతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల సౌకర్యార్థం, మసీదు ఆవరణ పరిశుభ్రత కోసం ఈ రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఈ సీసీ రోడ్ల నిర్మాణం పట్ల ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు. రంజాన్ తోఫా , చీరల పంపిణీ కాయాక్రమాన్ని రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం పేద మహిళలకు గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో చీరలు మరియు ముస్లిం యూత్ సొసైటీ ఫౌండర్ డా. షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో “రంజాన్ తోఫా” కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ పండుగ వేళ పేద మహిళల మొహాల్లో చిరునవ్వులు చూడాలనే ఉద్దేశంతో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రతి ఏటా రంజాన్ సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. డా. షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ప్రతి ముస్లిం కుటుంబం రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే లక్ష్యంతోనే ఈ “రంజాన్ తోఫా” పంపిణీ కార్యక్రమాన్ని ముస్లిం యూత్ సొసైటీ చేపట్టిందని వివరించారు. ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములైనందుకు సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి, ముస్లిం మత పెద్దలు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమాలు యర్రగొండపాలెం ముస్లింలలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.






## గ్యాస్ కొరత సృష్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం

### జెసి శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 16)

జిల్లాలో వంటగ్యాస్ కు ఎలాంటి ఇబ్బంది లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం మార్కాపురం ఆర్డీవో కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు కావాల్సిన మేర ఎల్పిజీ సిలిండర్ల స్టాక్ సిద్ధంగా ఉందని అన్నారు. జిల్లాలో ఎల్పిజీ గ్యాస్ అక్రమంగా నిల్వ చేసే వారిపై దాడులు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొంతమంది డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ కింద వాడుతున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల స్థాయిలో గ్యాస్ సిలిండర్ల సరఫరా పై నిఘా, పర్యవేక్షణ కు అధికారులను కేటాయించామని అయన చెప్పారు. జిల్లాలో ఎల్పిజీ గ్యాస్ కొరత తెలియజేయడానికి కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు.

## పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగిద్దాం

### జే సీ శ్రీనివాసులు




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 16)

ఆంధ్ర రాష్ట్ర ఆశయ సాధన కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించిన పొట్టి శ్రీరాములు ను ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పుడు గుర్తుంచుకోవాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం ఆయన 125 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగఫలంతోనే ఈ రాష్ట్రం ఆవిర్భవించిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా భాషా సంయుక్త రాష్ట్రాలకు ఇక్కడే బీజం పడిందన్నారు. ఆయన త్యాగాన్ని గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. అప్పట్లో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ఎవరు కూడా సహకరించకపోయినప్పటికీ 58 రోజుల పాటు ఆకుంఠ దీక్షతో అనుకొన్న లక్ష్యాన్ని సాధించి చరిత్రలో నిలిచిపోయారని వివరించారు. మంచి సంకల్పంతో చేస్తే సత్ఫలితాలు వస్తాయని పొట్టి శ్రీరాములు చూసి ఈ తరం యువకులు, విద్యార్థులు నేర్చుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే కందుల రెడ్డి మాట్లాడుతూ ఈరోజు చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని తెలిపారు. పొట్టి శ్రీరాములు మరణాన్ని శాసనంగా రాసి తెలుగు రాష్ట్రాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. ఇటువంటి వ్యక్తుల కార్యక్రమాలు, చరిత్రను గ్రామాల్లో తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పి. ప్రభాకర్, భాజాపా రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి రామచంద్రా రెడ్డి, ఏఎంసీ చైర్మన్ వెంకట్ రెడ్డి, తెదేపా నాయకులు మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 181 అర్జీలు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 181 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెవెన్యూ సంబంధించి 124, మిగతా ఇతర సమస్యలపై 57 అర్జీలు వచ్చినట్లు వారు తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ అర్జీల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా ముందు కు వెళ్లాలని తెలిపారు. రెవెన్యూ సమస్యలపై వచ్చే అర్జీలపై ఆలస్యం చేయకుండా పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# దొంగిలించిన 120 గ్రాముల బంగారం కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీసులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

బస్సు ప్రయాణంలో దొంగిలించిన 120 గ్రాముల బంగారం కేసును చాకచక్యంగా ప్రకాశం జిల్లా పోలీసులు ఛేధించారు. వివరాలలోకి వెళితే ఫిర్యాది బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న దంపతులు బోయిన హిమబిందు తమ స్వగ్రామమైన కమ్మినేనివారిపాలెం గ్రామానికి సెలవుల నిమిత్తం వచ్చారు. 02.09.2025 రాత్రి సుమారు 8.30 గంటలకు వారు బస్సులో బెంగళూరుకు బయలుదేరారు. ప్రయాణ మధ్యలో రాత్రి సమయంలో బస్సు ఒంగోలు సౌత్ బైపాస్ వద్ద ఉన్న వశిష్ట ఫ్యామిలీ రెస్టారెంట్ వద్ద భోజనం కొరకు ఆపారు. ఫిర్యాది, ఆమె భర్త భోజనం చేయుటకు బస్సు నుండి కిందకు దిగారు. భోజనం అనంతరం సుమారు 15 నిమిషాల తరువాత వారు తిరిగి బస్సు ఎక్కి 03.09.2025 ఉదయం సుమారు 9 గంటలకు వారు బెంగళూరు చేరుకున్నారు. అనంతరం ఇంటికి వెళ్లి నగలను బీరువాలో పెట్టుటకు నగల బ్యాగ్‌ను తెరిచి చూడగా అందులో ఉన్న సుమారు 120 గ్రాముల బంగారం కనిపించలేదు. వారు బస్సులో, తమ సామాన్లలో వెతికినప్పటికీ ఆ నగలు కనిపించకపోవడంతో, ప్రయాణ సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బంగారం దొంగతనం చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. 120 గ్రాములు సుమారు వాటి విలువ రూ.9 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు ఒంగోలు టౌన్ డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఒంగోలు తాలూకా సీఐ టీ విజయ్ కృష్ణ వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అన్ని కోణాలలో దర్యాప్తు చేసి కంప్లైంట్ ప్రయాణిస్తున్న బస్సులు సీసీ కెమెరాలు ఉన్నందున, సిసి ఫుటేజ్ సేకరించి ముద్దాయిలను ఆచూకీ కనుగొన్నారు. మధ్యప్రదేశ్ ధార్ జిల్లాకు చెందిన వారి వద్ద సొమ్ము రికవరీ చేసి, వారికి నోటీసులు అందజేసారు. నిందితులు ఫిరోజ్, హైదర్‌లు మధ్యప్రదేశ్‌కు చెందిన వారిగా గుర్తించారు. రికవరీ చేసిన బంగారు ఆభరణాలను ఫిర్యాదుకు జిల్లా ఎస్పీ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు. జిల్లా ఎస్పీ బస్సులో ప్రయాణం చేసే సమయంలో తమ విలువైన ఆభరణాలు, నగదు విషయంలో ప్రయాణికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి ట్రావెల్ బస్సులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ దొంగతనం కేసులో ప్రతిభ కనపరిచిన ఒంగోలు టౌన్ డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ టీ విజయ్ కృష్ణ, ఎస్ఐ యల్ రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్స్ ఎస్‌కే అన్వార్ భాష, కె రామకృష్ణ, ఆర్ రాంబాబులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.




# కంభంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

## పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు, తల్లిదండ్రుల రద్దీ



(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 16)

కంభం పట్టణంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచే పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు పెద్ద సంఖ్యలో చేరుకుని పరీక్షలకు హాజరయ్యారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా పరీక్షా కేంద్రాల వద్దకు రావడంతో కొంతసేపు రద్దీ నెలకొంది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకుని చివరి నిమిషం పునశ్చరణలో నిమగ్నమయ్యారు. కొందరు విద్యార్థులు పరీక్షపై ఉత్సాహం వ్యక్తం చేయగా, మరికొందరు ఆందోళనతో కనిపించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ధైర్యం చెబుతూ పరీక్ష కేంద్రాల వద్ద వేచి ఉన్నారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించి భద్రతా ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకోవాలని, హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, భయం లేకుండా ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సూచించారు. కంభం మండల పరిధిలోని పరీక్ష కేంద్రాలలో ఈ సంవత్సరం పెద్ద సంఖ్యలో విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు.



# ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కారం

### కల్పించేందుకు మీ కోసం

### మీ కోసం కు 32 ఫిర్యాదులు






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 16)

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులకు పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు మార్కాపురం డీఎస్పీ యు నాగరాజు, పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను పోలీస్ అధికారులు స్వీకరించి, ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. అందిన ప్రతి ఫిర్యాదు పై చట్టప్రకారం సమగ్ర విచారణ చేపట్టి సత్వర పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని బాధితులకు భరోసా కల్పించారు. అదేవిధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు మరియు ఇతర సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్-డివిజన్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చు. ఈ కార్యక్రమంలో పొదిలి సీఐ రాజేష్ కుమార్, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, కంభం సీఐ మల్లికార్జునరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు

### జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి

### 95 ఫిర్యాదులు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సమగ్రంగా విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. జిల్లా ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో కలిసి 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (మీకోసం)' నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదిదారుల యొక్క వ్రాతపూర్వక ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ గారు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఆ ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోని భాధితులకు న్యాయం అందించాలని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో ఫిర్యాదులు పరిష్కారించాలని అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. ఫిర్యాదు చేయడానికి వచ్చే వృద్ధులు, నడవలేని పరిస్థితిలో ఉన్న వారి సమస్యలను ప్రత్యేకంగా పరిశీలనలోకి తీసుకొని, చట్టప్రకారం సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, అత్తరింటి వేదింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఒంగోలు రూరల్ సీఐ శేషగిరి రావు, కందుకూరు సీఐ అన్వర్ భాష, సంతమాగులూరు సీఐ కె వెంకటరావు, ప్యానెల్ అడ్వొకేట్ బి బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్దన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని కొనసాగించాలి

### టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, మార్చి 16)

ప్రత్యేక తెలుగు రాష్ట్రం సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను, స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని వారి విగ్రహానికి ఎరిక్షన్ బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విగ్రహానికి ఘనమైన హారాన్ని వేసి, చేతులెత్తి నమస్కరించి తన భక్తిభావం చాటుకున్నారు. అనంతరం పట్టణ వీధుల్లో స్థానిక నేతలు, అనుచరులతో కలిసి ఆయన ర్యాలీగా వెళ్లారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అమరావతిలో ఆవిష్కరించిన పొట్టి శ్రీరాములు 58 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ లైవ్ కార్యక్రమంను ఎరిక్షన్ బాబు వీక్షించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ.. తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా పొట్టి శ్రీరాములు నిలిచారని, వారి త్యాగం మరువలేనిదని కొనియాడారు. తెలుగు రాష్ట్రం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, వారి స్ఫూర్తితో ప్రజా సేవే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలుగు జాతికి గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, అధికారులు, కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని అమరజీవికి నివాళులర్పించారు.

# రైతన్న మీ కోసం వారోత్సవాలు





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 16)

మండల వ్యవసాయధికారి కార్యాలయంలో మండల వ్యవసాయధికారి వి రాము ఆధ్వర్యంలో రైతన్న మీ కోసం, వారోత్సవాలు కార్యక్రమం మీద వ్యవసాయ, అనుబంధ శాఖలతో కార్యాచరణ అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వి రాము మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం మార్చి 16 వ తేదీ నుండి 25 తేదీ వరకు జరుగుతుంది అని, వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ, రెవెన్యూ, విద్యుత్ శాఖ, పంచాయతీ రాజ్, ఆదర్శ రైతులు, మార్కెటింగ్ శాఖ, నీటి సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, ప్రకృతి వ్యవసాయం అన్నీ శాఖలు పాల్గొని, స్వర్ణంధ్ర లక్ష్యంగా అయిదు 5 అంశాల మీద నీటి భద్రత, డిమాండ్ ఆదారిత పంటలు, అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు గురించి రైతులకు వివరించి ఆన్ లైన్ యాప్ లో నేరుగా రైతు నుండి లేదా డిపార్ట్మెంట్ ద్వారా అన్నీ రైతు కుటుంబాలను సందర్శించి వివరాలను సేకరించి ఇంకా అదునాతన వ్యవసాయం చేసే విధంగా రైతులను తయారు చేయడం ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం అని తెలియజేసారు. పైరెడ్డిపాలెంలో మండల వ్యవసాయధికారి వి రాము పాల్గొని గ్రామ వ్యవసాయ సహాయకులు వై సుష్మ నమోదు చేసే విధానాన్ని పర్యవేక్షించి రైతులకు వివరించారు. అలాగే కొండేపి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణ తిరుపతమ్మ పాల్గొని రైతులందరు మీ కుటుంబ సర్వేలో పాల్గొని రైతన్న మీ కోసం కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా తెలిపారు. కార్యక్రమంలో పొన్నలూరు నీటి సంఘం అధ్యక్షులు మండవ ప్రసాద్, వెలుగు మండల సమాఖ్య అధ్యక్షురాలు కే మధు కుమారి, రెవెన్యూ, మార్కెటింగ్, విధ్యుత్, పశు సంవర్ధక, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు 125 జయంతి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 16)

స్వాతంత్ర సమరయోధుడు అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమాన్ని సోమవారం దుర్గి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నందు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద దుర్గి లైన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మొదటగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోదుర్గి ఎంఈఓ బెంజిమెన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఆయన సేవలను కొనియాడారు. పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న నెల్లూరు జిల్లాలో జన్మించారని తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరుడైన పొట్టి శ్రీరాములు త్యాగానికి ప్రతిక అని గాందేయ వాది అయిన పొట్టి శ్రీరాములు సత్యం అహింస, హరిజనోద్ధరణ వంటి ఆశయాల కోసం జీవితాంతం కృషి చేశాడని ఆయన అన్నారు. ఆయన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా 2026 మార్చి 16 ఆరున అమరావతిలో పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించడం రాష్ట్ర ప్రజలంతా హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు వెలిదండ్రు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల సమస్యల పై ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలి




(షణ్ముఖ వెలుగు, గోపవరం, మార్చి 16)

రాష్ట్రంలోని గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని అసోసియేషన్ నాయకులతో చర్చలు జరపాలని ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్, సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం విజ్ఞప్తి చేశారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న వీఆర్ఏలు దాదాపు తొమ్మిదేళ్లుగా కేవలం రూ.10,500 వేతనంతో ప్రభుత్వ విధులు నిర్వహిస్తూ తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంపై తమకు పూర్తి నమ్మకం ఉందని, గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీఆర్ఏల సమస్యలను పరిష్కరించి న్యాయం చేశారని గుర్తుచేశారు. అదే విధంగా ప్రస్తుత పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిస్తుందనే ఆశతో రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏలు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు, మంత్రులు, ప్రభుత్వ పెద్దలకు అనేక దఫాలుగా వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇంకా స్పష్టమైన స్పందన రాలేదని ఆయన అన్నారు. వీఆర్ఏల్లో ఎక్కువ మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ వర్గాలకు చెందిన పేద కుటుంబాల నుంచి వచ్చిన వారని ప్రభుత్వం గుర్తించాలన్నారు. వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయడం, నామినీ వీఆర్ఏలను రెగ్యులర్ చేయడం, ప్రస్తుతం 30 శాతం ఉన్న ప్రమోషన్ కోటాను 70 శాతానికి పెంచడం వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు.

# తౌశిక్ మరణం పై సమగ్ర విచారణ జరపాలి

# బాధ్యులను చట్టపరంగా శిక్షించాలి

## శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలి

## విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి కలెక్టరేట్ వద్ద సిపిఐ ధర్నా




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

సింగరాయకొండలోని శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ లో ఫిబ్రవరి 14వ తేదీన మృతి చెందిన సయ్యద్ తౌశిక్ (11) మృతి పై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులకు చట్టపరంగా శిక్ష వేసి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. తౌశిక్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద బాధిత కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కే వీరారెడ్డి మాట్లాడుతూ తౌశిక్ మృతిని తప్పు దోవ పట్టించేలా, స్కూల్ యాజమాన్యాన్ని కాపాడేలా దర్యాప్తు ముందుకు సాగుతుందన్నారు. డీఎస్పీ మీడియా సమావేశంలో తౌశిక్ హ్యాంగింగ్‌తో మృతి చెందాడు అని చెప్పటం దుర్మార్గమన్నారు. తౌశిక్ మృతికి కారణమైన శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తౌశిక్ తండ్రి సయ్యద్ అలీ మాట్లాడుతూ తౌశిక్ మృతిపై పోలీసులు తనతో పాటు ఉండే హాస్టల్ విద్యార్థులు కాకుండా, పక్కన ఉండే హాస్టల్ విద్యార్థులను విచారణ చేశారన్నారు. చివరకు డిఎస్పి తన కుమారుడు ఉరివేసుకొని చనిపోయినట్లు మీడియా సమావేశంలో చెప్పటం ఏంటని వాపోయారు. వారానికి ఒకసారి వెళ్లి తన కుమారుడిని చూసుకొని వస్తుంటానని, రెండు రోజులు ఆరోగ్యం బాగా లేకపోతే తమకు ఎందుకు సమాచార ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ యాజమాన్యమే తన కుమారుడి మృతికి కారకులని పేర్కొన్నారు. వారి పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తౌశిక్ తల్లి మౌలాబి మాట్లాడుతూ తన కుమారుడు సూసైడ్ చేసుకునే అంత పిరికివాడు కాదన్నారు. తాను ముస్లిం అయినా కారణంగానే తమ గురించి ఎవరు పట్టించుకోవటం లేదన్నారు. అదే హిందువు అయి ఉంటే పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి న్యాయం చేసే వారన్నారు. తన కుమారుడు మృతికి చైతన్య, రమణారెడ్డి, బాబ్జి, బుజ్జి కారణమని పేర్కొన్నారు. వారి పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.






# అందరూ సోదర భావంతో కలిసికట్టుగా ఉండి

## శాంతిభద్రతలను స్థాపించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 16)

అందరూ సోదర భావంతో కలిసికట్టుగా ఉండి శాంతిభద్రతలను స్థాపించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక షాదీఖానాలో ఇఫ్తార్ విందు జరిగింది. జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లింల ఉపవాస దీక్షను ముగింప చేశారు. ముస్లింలకు ఖర్జూరపు పండ్లు అందజేసి దీక్ష విరమించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లాలోని ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు చెప్పారు. ముస్లిం మత పెద్ద ఖలీల్ లాఖాన్ జిల్లా కలెక్టర్ ఖురాన్ గ్రంథాన్ని బహుమతిగా అందజేశారు. ముందుగా అందరూ కలిసి నమాజ్ చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు హాజరైన కలెక్టర్ వినోద్ కుమార్ ముస్లిం సోదరులకు స్వయంగా తన చేతులతో వడ్డించారు. అనంతరం వారితో కలిసి విందులో పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో కఠినమైన ఉపవాస దీక్షలు చేస్తూ ప్రజలందరూ బాగుండాలని దైవాన్ని కోరుకోవడం అభినందనీయమని కలెక్టర్ చెప్పారు. ఖురాన్ గ్రంథం అవతరించిన మాసంలో ఉపవాస దీక్షలు ముస్లిం సోదరులు నిర్వహిస్తుంటారన్నారు. సమాజంలో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని వారంతా కోరుకోవడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ముస్లిం సోదరులంతా మీ పిల్లలకు లింగ భేదం లేకుండా విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. ముస్లింలంతా బాగా చదువుకోవాలి, ఆరోగ్యంగా ఎదగాలని ఆయన సూచించారు. దేశ స్వాతంత్రం సమయంలో, తదుపరి దేశ సేవలోనూ ముస్లిం సోదరులు ఎంతో సేవలందించారని, ప్రత్యేక స్థానం పొందారన్నారు. అల్లా ఎల్లప్పుడూ ముస్లిం ప్రజలను దీవించాలని ఆకాంక్షించారు. ఇరాన్ ఇరాక్ యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో మక్కా పుణ్య క్షేత్రానికికు వెళ్లేవారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వారికి అలాంటి సమస్యలు రాకుండా ప్రభుత్వమే క్షేమంగా వారి ప్రయాణానికి చర్యలు తీసుకుంటుందన్నారు. బాపట్ల జిల్లాలో ఎవరైనా మక్కా కు వెళ్లేవారు ఉంటే వారికి ఎలాంటి సమస్యలు రాకుండా వారి ప్రయాణ సౌకర్యాలకు అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి గ్లోరియా, ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా అధికారి జుబేర్, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ముస్లిం మత పెద్దలు కరీముల్లా సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.





# సీజ్ చేసిన సిలిండర్లతో మాకు సంబంధం లేదు

## కరుణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 16)

పొదిలి మండలం వేలూరు పంచాయతీ పరిధిలోని నల్లారెడ్డిపాలెంలో ఆదివారం విజిలెన్స్ అధికారులు సీజ్ చేసిన గ్యాస్ సిలిండర్ల వ్యవహారంతో తమ ఏజెన్సీకి ఎటువంటి సంబంధం లేదని పొదిలి కరుణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఆదివారం సాయంత్రం విజిలెన్స్, రెవెన్యూ మరియు పోలీసు అధికారులు జరిపిన దాడుల్లో హెచ్ పి, భారత్, ఇండేన్ కంపెనీలకు చెందిన సుమారు 94 సిలిండర్లను ఇద్దరు వ్యక్తుల వద్ద స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఈ సిలిండర్లను కేవలం కస్టడీ నిమిత్తం మాత్రమే ప్రభుత్వం తమకు అప్పగించిందని, ఈ అక్రమ నిల్వలతో తమ సిబ్బందికి కానీ, ఏజెన్సీకి కానీ ఎలాంటి సంబంధం లేదని యాజమాన్యం స్పష్టం చేసింది. మధ్యవర్తులు, వినియోగదారుల నుండి, ఇతర ప్రాంతాల సిబ్బంది నుండి వీటిని సేకరించినట్లు విచారణలో తేలిందని వారు పేర్కొన్నారు. గత ఒకటిన్నర ఏళ్లుగా తమ ఏజెన్సీ ద్వారా ఒక్క సిలిండర్ కూడా నేరుగా పంపిణీ చేయలేదని, ప్రతి డెలివరీ ఓటిపి లేదా ఆన్లైన్ పేమెంట్ ద్వారానే జరుగుతోందని వెల్లడించారు. జనవరిలో 100 శాతం, ఫిబ్రవరిలో 100 శాతం, మార్చిలో ఇప్పటివరకు 100 శాతం డిజిటల్ బుకింగ్స్ ద్వారానే పంపిణీ జరిగిందని గణాంకాలను విడుదల చేశారు. ఓటిపి ద్వారా సిలిండర్ పొందిన తర్వాత కొందరు వినియోగదారులు వాటిని బయట వ్యక్తులకు మారుబేరానికి విక్రయిస్తున్నారని, ఇది మా దృష్టికి కూడా వచ్చిందని మేనేజ్మెంట్ తెలిపింది. ఇలాంటి అక్రమ విక్రయాలకు పాల్పడే వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. 45 రోజులు గడువు తీరకుండానే పదేపదే బుకింగ్ చేయడం వల్ల 85 శాతం బుకింగ్లు కంపెనీ సర్వర్ ద్వారా రిజెక్ట్ అవుతున్నాయని, వినియోగదారులు దీనిని గమనించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న ఐవిఆర్ఎస్ బుకింగ్ నెంబర్ల సమస్యను పరిష్కరించేందుకు ఆయిల్ కంపెనీలు కసరత్తు చేస్తున్నాయని, మరో 45 రోజుల్లో కొత్త నెంబర్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కమర్షియల్ సిలిండర్ల సరఫరా ప్రస్తుతం ప్రభుత్వం నిలిపి వేసిందని, కావున హోటల్ నిర్వాహకులు, మధ్యవర్తుల వద్ద అధిక ధరలకు సిలిండర్లు కొని ఇబ్బందులు పడవద్దని సూచించారు. సరఫరా పునరుదించిన వెంటనే నేరుగా ఏజెన్సీ నుండి అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఓటిపి కస్టమర్ లభ్యతను బట్టి ఎప్పటికప్పుడు గ్యాస్ పంపిణీ చేస్తున్నట్లు కరుణ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ మేనేజ్మెంట్ తెలియజేసింది.

# ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పన

## మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి, మార్చి 16)

ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సింగరాయకొండలో ఎస్సీ బాలుర వసతి గృహంలో జరుగుతున్న మరమ్మతులను సోమవారం మంత్రి స్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతలో రాజీ పడొద్దన్నారు. మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేసి భవనాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో కూడా అన్ని సౌకర్యాలు కల్పించి ప్రైవేటు సంస్థలకు దీటుగా విద్యార్థులు రాణించే వాతావరణం కల్పించామన్నారు. చరిత్రలోనే ఎన్నడు లేని విధంగా రూ.143 కోట్లతో రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను ఆధునికరించామని మంత్రి స్వామి పేర్కొన్నారు.



# ప్రారంభమైన పదోతరగతి పరీక్షలు








**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమైనాయి. ఈనెల 31వ తేది వరకు పరీక్షలు జరగనున్నాయి. రెగ్యులర్, ప్రైవేట్ కలిపి మొత్తం 28632 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరిలో బాలురు 14310 మంది, బాలికలు 14322 మంది ఉన్నారు. వీరికోసం జిల్లాలో 165 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా విద్యార్థులకు అరగంట గ్రేస్ పీరియడ్ ఇవ్వడంతో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవడం జరిగింది. జిల్లాలో ఓపెన్ స్కూల్ సొసైటీకి సంబంధించి పదవ తరగతి పరీక్షలు సోమవారం నుండే ప్రారంభమైనాయి. జిల్లాలో 1144 మంది విద్యార్థులు ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పరీక్షలు రాస్తున్నారు. వారికోసం 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈనెల 28వ తేదీ వరకు ఓపెన్ స్కూల్ పరీక్షలు జరగనున్నాయి. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 165 మంది చీఫ్ సూపరిండెంట్లను, 9 ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించారు. ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలకు 14 మంది చీఫ్ సూపరిండెంట్లను, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించారు. సమస్యాత్మక పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 పోలీసు యాక్ట్ అమలు చేస్తున్నారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయించారు. ఈ రెండు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. ఎక్కడైనా, ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే తెలియచేసేందుకు వీలుగా వీటిని ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక తెలిపారు.









## అమరజీవి అడుగుజాడల్లో నడుద్దాం

### తహశీల్దార్ జె ప్రభాకరరావు





**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 16)**

పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడుద్దామని మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు పిలుపునిచ్చారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా మండలంలోని రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ ప్రభాకరరావు ఆధ్వర్యంలో అమరజీవి పోటోకి పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కఠిన పరిస్థితుల్లో 57 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి తెలుగు జాతి కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడిని మనం ఎప్పటికీ స్మరించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిడివో కార్యాలయంలో....

అమరజీవి త్యాగం చిరస్మరణీయం అని ఎంపిడిఓ కె.ధనలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా అయినా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కె ధనలక్ష్మి మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఇ కార్యక్రమంలో సెక్రటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులు మా కుటుంబ సభ్యులు

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 16)**

ముస్లిం సోదరులు మా కుటుంబ సభ్యులు అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని కంభం బస్టాండ్‌లో ముస్లిం సోదరులకు అత్యంత పవిత్ర మాసమైన రంజాన్ మాసం సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుంచి ముస్లిం సోదరులతోనే పెరిగానని, తనకు ప్రతి ఒక్క ముస్లిం సోదర, సోదరీమణులను తన సొంత కుటుంబ సభ్యులు లాగా చూస్తానని అన్నారు. ఇఫ్తార్ విందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం అత్యంత హర్షణీయమన్నారు. త్వరలోనే షాదీ ఖానాను పూర్తి చేసి ముస్లిం సోదరులకు అందుబాటులోకి తెస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముస్లిం నాయకులు పాల్గొన్నారు.









# రైతన్నా మీకోసం వారోత్సవాలు
# రైతులకు ప్రభుత్వ పథకాల పై అవగాహన

**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మార్చి 16)**
రాష్ట్ర ప్రభుత్వం రైతులతో ప్రత్యక్ష అనుసంధానం ఏర్పరచుకోవడం లక్ష్యంగా నిర్వహిస్తున్న "రైతన్నా... మీకోసం వారోత్సవాలు" కార్యక్రమం పుల్లలచెరువు మండలంలో కొనసాగుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో నిర్వహిస్తూ రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరాలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పుల్లలచెరువు మండలంలోని ఐటి వరం గ్రామంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి రైతులను కలుసుకొని వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం గురించి వివరించి మూడు విడతలుగా కలిపి రూ.20,000 ఆర్థిక సహాయం అందిస్తున్న విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షుడు పోట్ల గోవిందు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.
రైతుల వద్దకు నేరుగా వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మరసు నాసరయ్య, మిల్లు వెంకటేశ్వర్లు, ఎస్ రాముడు, యోగయ్య, ఎస్ సుబ్బారాయుడు పాల్గొన్నారు. అలాగే స్వర్ణగ్రామ సచివాలయం సిబ్బంది, అధికారులు కూడా పాల్గొని రైతులకు పథకాల పై అవగాహన కల్పించారు.





## అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 16)**
అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతి సందర్భంగా హౌసింగ్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డి ఈ ఈ బాలోజి నాయక్ మాట్లాడుతూ (1901-1952) ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణత్యాగం చేసిన మహోన్నత స్వాతంత్ర్య సమరయోధుడు. తెలుగు ప్రజల కోసం మద్రాసు నుండి విడిపోయి ప్రత్యేక రాష్ట్రం కావాలనే లక్ష్యంతో ఆయన 1952 డిసెంబర్ 15న అమరులయ్యారు. ఈ త్యాగం ఫలితంగా అక్టోబర్ 1, 1953న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని కొనియాడారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ ఏఈ స్. మరియా దాస్, వర్కిన్స్పెక్టర్స్. కిన్నెర తేజ, టి అలీ, అమరలింగయ్య తదితరులు పాల్గొన్నారు.


## భార్య పై భర్త హత్యాయత్నం కత్తితో పొడిచిన భర్త

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)**



కొత్తపట్నం మండలానికి చెందిన బేతాళ రాధ (ఎస్సీ మాల) ఆమె తన భర్త తో విభేదాలు రావడంతో గత నాలుగు సంవత్సరాలు నుండి విడివిడిగా ఉంటున్నారు. వివరాల్లోకి వెళితే ఆమె సంఘమిత్ర హాస్పిటల్‌లో





సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తుంది. సోమవారం మధ్యాహ్నం డ్యూటీ ముగించుకొని 2 గంటల సమయంలో సంఘమిత్ర హాస్పిటల్ నుండి రోడ్డు పైకి రాగానే తన భర్త ఆమెను కత్తితో దాడి చేసి పొడవడం జరిగిందని స్థానికులు తెలిపారు. వెంటనే స్థానికులు ఆమెను సంఘమిత్ర హాస్పిటల్‌లో చేర్పించడంతో చికిత్సని అందించారు. సమాచారం అందుకున్న తాలూకా పోలీస్‌లు సంఘటన స్థలానికి చేరుకొని తన భర్తను అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బాల్య వివాహాల పై అవగాహన



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 16)**
మండలంలోని జెడ్ మేకపాడు, చెరుకూరు లింగంగుంట, చెన్నుపాడు గ్రామాల్లో సోమవారం బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్త వై సత్యవతి మాట్లాడుతూ బాల్య వివాహాలతో పిల్లల బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. ఈ దురాచారంపై ప్రజల్లో వాటిపై అవగాహన పెంచాలని తెలిపారు. ఎక్కడైనా బాల్యవాహాలు జరుగుతుంటే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు సమాచార ఇవ్వాలని అన్నారు. అనంతరం తల్లులకి, కిశోర బాలికలకి ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ బద్దెన కళా పీఠం ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 16)**
శ్రీ బద్దెన కళా పీఠం ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను వైభవంగా నిర్వహించడం జరుగుతుందని బద్దెన కళా పీఠం సభ్యులు పలువురు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 19 వతేది గురువారం సాయంకాలం 5:30 నుండి శ్రీ బద్దెన కళా పీఠం ఆధ్వర్యంలో తెలుగు సంవత్సరాది వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామమన్నారు. సాయంత్రం 6 గంటలకు బ్రహ్మశ్రీ కనుమల్ల సత్యనారాయణ శర్మ గారిచే పంచాంగ శ్రవణం, అనంతరం సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైదుకూరు డిఎస్పి శ్రీ రాజేంద్ర ప్రసాద్, సీనియర్ న్యాయవాది పివిఎన్ ప్రసాద్ హాజరవుతున్నారు. ఉగాది పురస్కారాలను సంగీత పురస్కారాన్ని శ్రీరూపరాజు ఉమామహేశ్వరరావుకి( బద్వేలు) (తబల), బండి మల్లికాకి (ప్రొద్దుటూరు), కోలాటం (నృత్యం), శ్రీ పుత్త సుబ్రహ్మణ్యంకి సామాజిక సేవ (మానవత), అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉన్న పాఠశాలలో చదివిన ప్రతిభావంతులైన విద్యార్థినీ, విద్యార్థులకు మున్సిపాలిటీ పరిధిలో ప్రతిభా పుష్కారాలను ఇస్తున్నాం. తదుపరి ప్రముఖ గాయని, గాయకులచే సంగీత విభావరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నాం. సాంప్రదాయ రీతిలో మైదుకూరు రోడ్డులోని ఆర్ అండ్ బంగళా వద్ద నుండి ఊరేగింపుగా బాలుర ఉన్నత పాఠశాల వద్దకు భజంత్రీలతో పురస్కార గ్రహీతలను, అతిధులను తీసుకెళ్తాం. సంగీత, సాహిత్య అభిమానులు పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు విరివిగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు గంగసాని సాంబశివారెడ్డి అధ్యక్షులు, బలపనూరు శంభూ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి, సివి నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## ఏవీఆర్ స్కూల్‌లో అగ్ని భద్రత అవగాహన కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 16)**
విద్యార్థుల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంపొందించేందుకు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో బద్వేల్ లోని ఏవీఆర్ స్కూల్‌లో సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ వినియోగం, ప్రమాద సమయంలో ఎలా సురక్షితంగా బయటపడాలి వంటి అంశాలను వివరించారు. అదేవిధంగా ప్రమాదాల్లో గాయపడిన వారిని ఎలా సురక్షితంగా తరలించాలి, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు వంటి విషయాలను కూడా అధికారులు విద్యార్థులకు ప్రాక్టికల్‌గా చూపించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని అగ్ని ప్రమాదాల సమయంలో పాటించాల్సిన పద్ధతులను అభ్యసించారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ చంద్రుడు, అగ్నిమాపక సిబ్బంది బృందం ఈ కార్యక్రమానికి మార్గదర్శనం చేసి, అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా మరియు సమర్థంగా స్పందించాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ సందర్భంగా ఏవీఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్ బాబు మాట్లాడుతూ, "విద్యార్థుల్లో అగ్ని భద్రతపై అవగాహన పెంపొందించడం చాలా అవసరం. ఇలాంటి జ్ఞానం అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడగలదు" అని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత పెరిగి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో అవగాహన కలిగిందని నిర్వాహకులు తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 16)**
మండల కేంద్రమైన ఉలవపాడు లో అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి సందర్భంగా సోమవారం ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమరజీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాలాభిషేకం, పూలమాలతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ బాపనపల్లి సుబ్రహ్మణ్యం, వైస్ ప్రెసిడెంట్ బలస సురేష్ కుమార్, సెక్రెటరీ పొన్నూరు రామాంజనేయులు, జాయింట్ సెక్రెటరీ దివ్యానందగుప్త, ట్రెజరర్ మేడ అర్జున్ కుమార్, కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com